మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)
Ph: 9440032006

| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 31.05.2026 | సంపుటి : 01 | సంచిక : 145 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 31.05.2026 | Volume : 01 | Issue : 145 | Pages : 12 | Cost : 2/- |

## పట్టణ పేదలకు పెద్దన్న రేవంత్ రెడ్డి కానుక

**తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం**

**ఏడాదిలోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక**

**పేదవాని గుమ్మం వద్దకు ప్రజా ప్రభుత్వ పథకాలు**

**ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన**



**హైదరాబాద్,మే 30 :** పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. శనివారం నాడు బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మిగతా2లో...

## మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో
# పోటీచేయను



- ఉచిత విద్యుత్ ఆపేసినా రాజకీయాల నుంచి తప్పకుంటా...
- లేకుంటే బిఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పకుంటుందా..?
- రైతుల ముసుగులో లబ్దికి కెసిఆర్ రాజకీయ ఎత్తుగడలు
- ధాన్యం కొరుగోళ్లలో కేంద్రం తీరు దుర్మార్గం
- కొనకపోతే బిజెపి ఎంపిల ఇళ్లముందు ధాన్యం పోస్తాం
- హరీశ్‌రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదు
- మహేశ్ గౌడ్‌ది నాది విన్నింగ్ కాంబినేషన్
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మే 30 :** తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ది కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు. తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటు ందా అని సిఎం రేవంత్ సవాల్ మిగతా2లో...

## కర్నాటక సిఎల్‌పి నేతగా డికె ఏకగ్రీవ ఎన్నిక

- 3న ప్రమాణ స్వీకారానికి పార్టీ నిర్ణయం
- డికెను సిఎల్‌పి నేతగా ప్రతిపాదించిన సిద్దరామయ్య
- నాయకత్వ మార్పు సజావుగా జరిగిందన్న కెసి వేణుగోపాల్



**బెంగళూరు,మే 30 :** కర్ణాటక కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఎన్నికైన డీకే శివకుమార్ జూన్ 3న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఆయన ప్రమాణ తేదీ అధికారికంగా ఖరారైంది. జూన్ 3న కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేస్తారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ మిగతా2లో...

## కాంట్రాక్టర్ల ధర్నాకు బిఆర్ఎస్ మద్దతు

- వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్న కెటిఆర్



2లో

## రాజస్థాన్‌లో ఇసుక తుఫాన్

- బలమైన ధూళితో చీకట్లు కమ్మకున్న పలు జిల్లాలు
- భాయందోళనలకు గురైన ప్రజలు



**జయపుర,మే 30 :** రాజస్థాన్ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపో యింది. శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇసుక తుపాను తీవ్ర బీభత్సం సృష్టించింది. థార్ ఎడారి నుంచి వీచిన బలమైన గాలుల కారణంగా ఆకాశమంతా ఇసుక రేణువులు కమ్ముకొని, పగటిపూటే ఒక్కసారిగా చీకట్లు ముసురుకోవడంతో స్థానికులు భయాందోళన లకు గురయ్యారు. ముఖ్యంగా పశ్చిమ రాజస్థాన్‌లోని చురు, బీకనీర్, హనుమాన్‌గఢ్, మిగతా2లో...

## మోసపు హామీలతో
# గద్దెనెక్కి దగా

**కాంగ్రెస్ పాలనలో రైతులు మోసపోయారు**

**బిజెపి ప్రజల్లోకి వెళితే తప్ప ప్రభుత్వం మేల్కోలేదు**

**కేంద్రాన్ని విమర్శించడం తప్ప చేసిందేమీ లేదు**

**మీడియా సమావేశంలో మండిపడ్డ కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,మే 30:** మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణ రైతాం గం పట్ల నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా దళారులు, ప్రభుత్వం, రైస్ మిల్ల ర్ల చేతిలో రైతులు విలవిల్లాడుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం చేతకాని తనం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మంత్రులు ఏసీ రూముల్లో గడిపా రని.. తమ ఎంపీలు, ఎమ్మెల్యేలు రైతుల దగ్గరికి వెళ్ళే వరకు మేలుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానం గతంలో ఎలా ఉండేదో ఇప్పుడు అలానే ఉందని మిగతా2లో...

## మధ్యప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

**ట్రాక్టర్ బోల్తా పడి ఆరుగురు మృతి**

**మరో 40మందికి తీవ్ర గాయాలు**




**భోపాల్,మే 30 :** మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 50 మంది ప్రయాణికులతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడటంతో ఆరుగురు మరణించారు. 40 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటన మధ్యప్రదేశ్, అనుప్పూర్ జిల్లా, గింద్రి గ్రామ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పడానియా గ్రామానికి చెందిన 50 మందికి పైగా స్థానికులు ఒక మతపరమైన కార్యక్రమం కోసం బిజోరా గ్రామానికి ట్రాక్టర్‌లో మిగతా2లో...

## కాళేశ్వరంను పడావు పెట్టడం సరికాదు

- ప్రాజెక్టు మరమ్మత్తులపై ఎందుకీ తాత్సారం
- ప్రభుత్వం తీరుపై బండారు దత్తాత్రేయ విమర్శలు



2లో




(AI-Generated Image)

## గ్రీన్‌కార్డు దరఖాస్తు దారులకు ఊరట

- నిబంధనలపై అమెరికా యూటర్న్

**వాషింగ్టన్,మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** శాశ్వత నివాస హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా తమ స్వదేశాలకు తిరిగి వెళ్లాలని ఇటీవల ప్రకటించిన అమెరికా ప్రభుత్వం తాజాగా వెనక్కి తగ్గింది. మిగతా2లో...

## మంత్రాలయం వద్ద విషాద ఘటన

- తుంగభద్రలో మునిగి ఐదుగురు గల్లంతు



2లో

# మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీచేయను

(మొదటి పేజీ తరువాయి)

విసిరారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారని ఆరోపించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోడీ ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇది చెప్పకున్నా బిఆర్ఎస్ తన రాజకీయ లబ్ధి కోసం పదేపదే దీనిని వాడుకుందని ఆరోపించారు. ఎపిలో కూడా జగన్ స్మార్ట్ మీటర్లు పెడతానని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇకపోతే మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి బస్సులు వేసుకుని వెళ్లి ధాన్యం కొనుగోలుకు ఒత్తిడి తేవలన్నారు. లేకుంటే తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని ఆయన హెచ్చరించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ప్రధాని మోదీ మాటలు చెబుతున్నా, తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆక్షేపించారు. కేంద్రంలోని భాజపా సర్కారు వడ్లు సరిగ్గా కొనుగోలు చేయడం లేదు. రాష్ట్రంలో 32 శాతం ధాన్యం మాత్రమే కొంటోంది. ధ్యాన్యం కొనకపోతే భాజపా నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తాం. అంతర్రాష్ట్ర జలవివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ చెబుతున్నారు. ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్నిస్తున్నాం. ఆయన ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. హరీష్ రావు ఇదులకుంట చెరువు అక్రమాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ప్రాంతీయ, కుల వివాదాలు చేయడం బుద్ధిలేనితనమని, తన దృష్టి అంతా అభివృద్ధి పైనే ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ మీద ఒట్టేసి.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలన్నారు. గతంలోనూ హరీశ్‌రావు.. వైఎస్సార్ దగ్గరికి వెళ్లారు. ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారో నాకు తెలుసు.. కానీ చెప్పను. ఇటీవల పార్టీ మీటింగ్ వదిలేసి ఆయన ఢిల్లీకి ఎందుకు వెళ్లారు? భాజపా, బీఆర్ఎస్‌లు కలిసి పోటీ చేస్తాయనడంలో అనుమానమే లేదు. సీబీఎస్‌ఈలో జవాబపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా.. కేటీఆర్ బినామీ సంస్థ. గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీదేనని ఆరోపించిన సీఎం అదే ఇప్పుడు పేరు మార్చుకుందన్నారు. 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటాను. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, నాది విజయవంతమైన కాంబినేషన్. మేం అన్ని ఎన్నికలు గెలిచాం. భవిష్యత్తులోనూ విజయం సాధిస్తాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆయనకు మంచి పదవి రావొచ్చు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పుడే తొందర లేదు. ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేనితనం. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం పేరు పెట్టిందే నేను. వివాదాలు, సెంటిమెంట్‌తో రాజకీయాలు చేయాలని అనుకోవడం లేదని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

# పట్టణ పేదలకు పెద్దన్న రేవంత్ రెడ్డి కానుక

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30-40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమని , ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజక వర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా మూడు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటు రంగానికి ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. అంతేగాక ప్రభుత్వానిపై ఈ నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ నిర్మాణరంగంలో ప్రసిద్ధమైన సంస్థలకు నిర్మించే బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. మరి కొద్ది నెలల్లో ఇక్కడ ఫినిక్స్ సంస్థ 30వేల చదరపు అడుగుల్లో ఈ భవనాన్ని పూర్తి చేసి ఇస్తుందని వెల్లడించారు. బంజారాహిల్స్ సమీకృత భవనంలో ఎస్.ఆర్. నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు , డిఐజి కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ - గోల్కొండ కార్యాలయాలు వస్తాయని వీటివలన ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని ఉద్యోగ, వ్యాపార సౌకర్యాలు కలుగుతాయన్నారు. వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నమాజ్‌చేసుకుంటున్న ముస్లిం సోదరులకు ఏటా రెండు సార్లు నమాజు కార్యక్రమం నిర్వహించుకునేలా అధికారులను ఆదేశించామని ప్రకటించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షత వహించగా ఎంపీ అనీల్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# మోసపు హామీలతో గద్దెనెక్కి దగా

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. రైతుల దగ్గర నుంచి కేంద్రం నేరుగా కొనదు.. మీ దద్దమ్మ తనం కేంద్రం మీద మోపుతున్నారని మండిపడ్డారు. దొడ్డు బియ్యం పండించే రైతుల పరిస్థితి ఏందని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రైతులతో ఆడుకుంటున్నాయని.. ఈ ప్రభుత్వానికి కాంట్రాక్టులు, కమీషన్లు, భూ దందాల మీద ఉన్న దృష్టి రైతుల మీద లేదని విమర్శించారు. ఆ మంత్రి ఎంత ఈ మంత్రి ఎంత కమిషన్ తీసుకున్నారు.. నేనెంత తీసుకోవాలని చర్చిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశ వ్యాప్తంగా విపరీతంగా ధాన్యం ఉత్పత్తి జరిగిందని.. ఎక్కడ గోదాంలు ఖాళీగా లేవని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 'విదేశాలకు సప్లై చేయాలి అంటే ఫెస్టిసైడ్ వాడ కూడదు. క్షేత్ర స్థాయిలో ఆర్గానిక్ ఫార్మింగ్‌పై అవగాహన కల్పిస్తుందా? రైతుల ఉసురు తీసుకుంటుంది ఈ ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సమస్య ఎందుకు లేదు. 6 నెలల ముందు గన్ని బస్తాలు తెచ్చుకుంటే ఏమయ్యింది.

ఇక్కడ పండే సన్న బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు సప్లై చేస్తున్నారు. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. తక్కువ ధరకు ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చి ఇక్కడ నాశి రకం సన్న బియ్యాన్ని పేద ప్రజలకి అందిస్తున్నారు. పేదలను, రైతులను మోసం చేస్తున్నారు. అందరికీ కేంద్రాన్ని విమర్శించడం అలవాటు అయింది. ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణ నుంచి కేంద్రం తీసుకుంది. ఈ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని అనుకుంటుంది. ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహిం చాలని ప్రధాని పదేపదే చెపుతున్నారు. ధాన్యం సేకరణపై కేంద్రం గతంలో 9 సార్లు పొడిగింపు ఇచ్చింది. ఎప్పుడూ ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయలేదు. రైస్ మిల్లర్లతో కుమ్మక్కు అయ్యారు. గతంలో బీర్ఎస్ అదే పని చేసింది. కేంద్రం ఇప్పటి వరకు ఇచ్చిన కోటను పూర్తి చేయలేదు. 52.24 లక్షల మెట్రిక్ టన్నులు కేంద్రంతో ఒప్పందం జరిగింది. ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు.

# కర్నాటక సిఎల్‌పి నేతగా డికె ఏకగ్రీవ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

వేణుగోపాల్ శనివారం సాయంత్రం ప్రకటించారు. సీఎల్‌పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నికైన అనంతరం మీడియాతో ఆ వివరాలను కేసీ వేణుగోపాల్ పంచుకున్నారు. సీఎల్‌పీ నేతగా డీకే ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు చెప్పారు. డీకే పేరును కాంగ్రెస్ అధిష్టానం సూచించగా, తొలుత సిద్ధరామయ్య, ఆ తర్వాత పరమేశ్వర ఆయన పేరును సీఎల్‌పీ సమావేశంలో ప్రతిపాదించారని, ఏకగ్రీవంగా దీనికి ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారని వివరించారు. ముఖ్యమంత్రి మార్పు కాంగ్రెస్ పార్టీకి సమస్య అవుతుందని అంతా భావించారనీ, అయితే తమదంతా ఒక కుటుంబమని, అంతా ఏకగ్రీవంగా ఈ ఎన్నికను ఆమోదించడం పార్టీకి గర్వకారణమని అన్నారు. 2028లోనూ నాయకులందరికీ సపోర్ట్‌తో కర్ణాటకలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలతో సిద్ధరామయ్య ఈనెల 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్ధరామయ్యకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ఇదిలావుంటే అంతకుముందు కర్ణాటకలో నాయకత్వ మార్పు ప్రక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్ ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు డీకేను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్ పేరును మాజీ సీఎం సిద్ధరామయ్య ప్రతిపాదించగా సీనియర్ నేత పరమేశ్వర బలపరిచినట్లు తెలిసింది. మరోవైపు జూన్ 3న నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ఇందుకోసం బెంగళూరులోని లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపింది. తాజాగా సీఎల్పీ నేతగా ఎన్నికైన డీకేఎస్.. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తనను ఆహ్వానించాలని కోరనున్నారు. పరిశీలకులుగా కెసి వేణుగోపాల్,జైరాం రమేశ్ హాజరయ్యారు.

# రాజస్థాన్‌లో ఇసుక తుఫాన్

(మొదటి పేజీ తరువాయి)

గంగానగర్ జిల్లాలపై ఈ తుపాను ప్రభావం తీవ్రంగా చూపింది. చురూ పరిసర ప్రాంతాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో భీకరమైన ఈదురు గాలులు వీచాయి. భారీ ఎత్తున లేచిన ఇసుక మేఘాలు యావత్ ప్రాంతాన్నీ చుట్టేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తీవ్రమైన ఇసుక తుపాను ముగిసిన వెంటనే వాతావరణం చల్లబడింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం తాత్కాలిక ఉపశమనం కలిగించినప్పటికీ, అంతకుముందు సంభవించిన ఇసుక తుపాను సృష్టించిన బీభత్సం వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. అంతకుముందు శుక్రవారం కూడా రాజధాని జైపూర్‌లో ఇలాంటి భీకర వాతావరణమే కనిపించింది. నిన్న ధోల్‌పుర్ జిల్లాలో అత్యధికంగా 5.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో మారుతున్న ఈ వాతావరణ పరిస్థితులను భారత వాతావరణ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది. జైపూర్‌లోని వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లో ఈ తరహా ఇసుక తుఫానులు, ఈదురు గాలులతో కూడిన వాతావరణం మరో నాలుగైదు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇసుక తుఫాన్ కారణంగా రోడ్లు, వీధులు, హైవేలపై మొత్తం చీకటి కమ్మేసింది. బికనీర్ నగరం మొత్తం ఇసుక పొగతో నిండిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. స్థానికులు ఇళ్లు నుంచి బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. ఇసుక దుమ్ముతో కూడిన గాలులు తీవ్రమవడంతో ఆ ప్రాంతంలో స్థానికులు భయంతో వణికిపోయారు. ఇసుక తుఫాన్ , తీవ్రమైన గాలులతో నగరంలో సాధారణ జన జీవనం ఒక్కసారిగా స్థంభించిపోయింది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు నిలిచిపోయింది. షాపులు మూసివేశారు దుకాణదారులు. కొన్నిచోట్ల చెట్లు విరిగిపడ్డాయి.

# మధ్యప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

బయల్దేరారు. వీరంతా వెనుక ట్రాక్టర్‌లో ఉన్నారు. ఈ క్రమంలో గింగ్రి గ్రామం వద్దకు రాగానే ట్రాక్టర్ ట్రాలీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ట్రాక్టర్‌లోని వారంతా ట్రాలీ కింద చిక్కుకుపోయారు. ఒకరిమీద ఒకరు పడిపోయి, తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాద తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఈ ఘటనలో ఆరుగురు మరణించగా, 40 మందికిపైగా గాయపడ్డారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న స్తానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. స్థానికులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. వీరిలో 15 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. బాధితులకు చికిత్స కొనసాగుతోంది. ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. మరోవైపు ఈ ప్రమాదంపై మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల సాయం ప్రకటించారు. క్షతగాత్రులకు తగిన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# గ్రీన్‌కార్డు దరఖాస్తుదారులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఆ నిబంధన అందరికీ వర్తించదని, దరఖాస్తును బట్టి ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తాజాగా ప్రకటించింది. తాత్కాలిక వీసాలపై ఉన్నవారు గ్రీన్ కార్డ్ పొందాలంటే తమ స్వదేశంలోనే దరఖాస్తు చేసుకోవాలని గత వారం అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ప్రకటనతో హెచ్1బీ వీసాదారులు, విదేశీ విద్యార్థులు, తాత్కాలిక ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దీనిపై తాజాగా డీహెచ్ఎస్ వివరణ ఇచ్చింది. ఈ నిబంధన ఎప్పట్నుంచో ఉందని, ఇమిగ్రేషన్ అధికారులకు తమ విచక్షణాధికారాన్ని గుర్తు చేయడానికే గత వారం తాము మార్గదర్శకాలు విడుదల చేశామని తెలిపింది. రఖాస్తుదారుడి పరిస్థితులు, ఆర్థిక ప్రయోజనాలు, జాతీయ ప్రయోజనాల వంటి అంశాలను పరిశీలించి అతడు అమెరికాలో ఉండాలా, స్వదేశానికి వెళ్లాలా అనే విషయంపై ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని డీహెచ్ఎస్ తెలిపింది.

# కాంట్రాక్టర్ల ధర్నాకు బిఆర్ఎస్ మద్దతు

**హైదరాబాద్,మే 30 :** హైదరాబాద్ నగరంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నిర్వహించిన ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ.. కాంట్రాక్టర్ల సమస్యలు, హామీల అమలు తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..'కేసీఆర్ హయాంలో అధికారులకు స్వేచ్ఛనిచ్చి పని చేయమని చెప్పారు. ఒక్కో విద్యార్థి మీద ప్రత్యేక దృష్టి పెట్టి తొమ్మిదిన్నర ఏళ్ళు చదివించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారు. రేవంత్.. పేమెంట్ కోటాలో సీఎం పదవి తెచ్చుకున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుడతారా అని సీఎం అంటున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుట్టరని తెలుసు.. 30నెలల్లో కూడా పిల్లలు పుట్టకుంటే ఏమంటారు? కాంట్రాక్టులన్నీ సీఎం బామ్మర్దికి, మంత్రి పొంగులేటి కొడుకుకు వస్తున్నాయి. ముఖం బాగాలేక అద్దం పగుల కొట్టినట్లు ఉంది పరిస్థితి . కేసీఆర్ అప్పుల పాలు చేశారు అంటున్నాడు. కేసీఆర్ అప్పు చేసి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారు. ఢిల్లీకి పోదాం.. జీవో నెంబర్ 17 రద్దు అయ్యేవరకు పోరాడుదాం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. సెక్యూరిటీ లేకుండా రోడ్డు మీదకు రండి.. మీకు పరిస్థితి తెలుస్తుంది. మళ్ళీ 2028లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది' అని కేటీఆర్ అన్నారు.

# కాళేశ్వరంను పడావు పెట్టడం సరికాదు

**పెద్దపల్లి,మే 30 :** లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు, ప్రజలకు పనికి రాకుండా పోయిందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విమర్శించారు. ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆరోపించారు. బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే స్పష్టమైన నివేదిక ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని రైతులు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దత్తాత్రేయ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు ప్రధాన బ్యారేజీల్లో ప్రస్తుతం నీరు లేకపోవడం ఆందోళనకర విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి, రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన సాగునీటిని అందించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని దత్తాత్రేయ పేర్కొన్నారు.

# మంత్రాలయం వద్ద విషాద ఘటన

## - తుంగభద్రలో మునిగి ఐదుగురు గల్లంతు

**కర్నూలు,మే 30 :**మంత్రాలయం వద్ద విషాదం చోటుచేసుకుంది. తుంగభద్ర నదిలో ఈతకు వెళ్లిన ఐదుగురు గల్లంతయ్యారు. హైదరాబాద్‌కు చెందిన యువన్ చంద్ర (5), సతీష్ (35), మంత్రాలయంకు చెందిన రాఘవేంద్ర (25), ధను (23), ఉరవకొండకు చెందిన సంధ్య (22) నదిలో గల్లంతైన వారిలో ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రాలయంలోని ఓ ఇంట్లో జరిగిన సత్యనారాయణ స్వామి పూజకు హాజరైన బంధువులు, పూజ అనంతరం సమీపంలోని తుంగభద్ర నదికి వెళ్లి ఈతకు దిగినట్లు సమాచారం. నీటి లోతు అంచనా వేయకపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని తెలుస్తోంది. ఘటనలో ఆదోనికి చెందిన అపర్ణ సురక్షితంగా బయటపడినట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన వారిని గుర్తించేందుకు పోలీసులు, మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు ఒక మృతదేహం లభ్యమైనట్లు సమాచారం. గల్లంతైన మిగతా వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# విజయవాడ హైవేపై ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధం.. 36 మంది ప్రయాణికులు సేఫ్



**నల్గొండ జిల్లా,మే 30 :** నల్గొండ జిల్లాలో ఓ ప్రైవేటు బస్సు దగ్ధమైంది. చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామ శివారులో హైదరాబాద్-విజయవాడ ప్రధాన రహదారిపై ఓ ప్రైవేటు టావెల్స్ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఇది గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును పక్కకు ఆపి, ప్రయాణికులను అప్రమత్తం చేశారు.దీంతో బస్సులోని 36 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. అయితే లగేజీ మొత్తం కాలిపోయింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

# ఘనంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 30:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కమ్మగోని చౌదరి గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బస్టాండ్‌లోని ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చౌదరి గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఐటీ రంగంలో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తున్న శ్రీధర్ బాబు ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్



పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు కోల అనిల్ యాదవ్, పెద్దపల్లి మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అరగొండ రాజ్‌కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద శంకర్, బొడ్డుపల్లి అశోక్, కీర్తి రాజయ్య, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిటవేన వినోద్ యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు గడ్డం సాయి, కీర్తి హరీష్, మద్దుల ప్రశాంత్, కనుకుంట్ల సదానందం, కరుపాకల రవి, వెంకటేష్, గుర్రాల రాజు, సిరిసిల్ల శంకర్, చిటవేన మోహన్, కాంగ్రెస్ నాయకులు బండి మల్లేష్, పోగుల తిరుపతి యాదవ్, రవితేజ, కొయ్యడ నాగరాజు, చింతల కుమార్, సారంగం, శివగౌడ్, రమేష్, లోకేష్, రాజ్‌కుమార్, అజయ్, రంజిత్, ప్రశాంత్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

**ప్రజావాణి జిల్లా ప్రతినిధిపెద్దపల్లి, మే 30:** పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న మండల ఆసుపత్రి వద్ద ప్రధాన మురికికాలువ (మెయిన్ డ్రైనేజ్) ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోవడంతో మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టి వాటిని తొలగించారు. ఈ పనులను మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ ప్రజలు తమ ఇళ్లలో ఉత్పత్తి అయ్యే చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. అలాగే ప్లాస్టిక్ బాటిళ్లు మరియు ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించి ప్రతి శుక్రవారం మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని కోరారు. ప్రజలు తమ ఇళ్ల ముందు ఉన్న మురికికాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



మున్సిపల్ సిబ్బందికి సహకరిస్తూ పెద్దపల్లి పట్టణాన్ని స్వచ్ఛమైన, పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య పనులను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను



ఈ సందర్భంగా చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మార్కెట్ తరలిపోయి మందగించిన వ్యాపారాలు

- **గిరాకులు లేక వెలవెలబోతున్న అంగడి ప్రాంతం**

**మంథని నియోజక వర్గం, మే 30, ప్రజావాణి:** వెజ్ నాన్ వెజ్ ఆధునీకీకరణ లో భాగంగా మంథని పట్టణంలోని కూరగాయల మార్కెట్ ను బొక్కల వాగు కట్ట పైకి తరలించడంతో తమ వ్యాపారాలు మందగించాయని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమ్మకాలు సగానికి సగం పడిపోయాయని వాపోతున్నారు. మార్కెట్ను ఆనుకొని కొనసాగుతున్న పండ్ల దుకాణాలు, కిరాణా దుకాణాలు, అల్లం వెల్లిగడ్డ, టీ కొట్టు దుకాణాలు అమ్మకాలు లేక వెలవెల బోతున్నాయి. తమకు కూడా తరలించిన మార్కెట్లో స్థలాలు కేటాయించాలని చిరు వ్యాపారులు కోరుతున్నారు.

పూర్వం ఇక్కడే వారసంత జరిగేది

ప్రస్తుతం కూరగాయల మార్కెట్, చికెన్, మటన్, ఫిష్ అమ్మకాలు జరుగుతున్న చోట పూర్వం ప్రతి ఆదివారం వారసంత జరిగేది. మంథని తాలూకాలోని గ్రామాల ప్రజలు వారసంతకు తమ ఉత్పత్తులను తెచ్చుకుని క్రయవిక్రయాలు జరిపేవారు. రైతులు పెసలు, కందులు, శనగలు, ఉలువలు, వేరు శనగ పంటలతో పాటు నాటు కోళ్లు, ఈత నారతో చేసిన తాళ్లు, ఉట్లు,చేతాళ్ళు, తలుగులు, నులక అమ్మేవారు. అలాగే తీపి పదార్థాల దుకాణాలు కూడా వెలసేవి. బట్టల దుకాణాలు ఉండేవి. ఆదివారం రోజంతా కోలాహలంగా ఉండేది. ఇక్కడే శ్రీకృష్ణ టాకీస్ ఉండడంతో యువతీ యువకులు సినిమా చూసేవారు. పశువుల సంత కూడా ఇక్కడే ప్రతి బుధవారం నిర్వహించేవారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన వారసంత చీకటి పడే వరకు సందడి సందడిగా కొనసాగేది. మిగతా రోజులలో దొంతుల వాడలో



మాత్రమే వ్యాపార వాణిజ్యాలు జరిగేవి. కార్యక్రమంలో జనాభా పెరుగుదలతో పాటు మంథని మునిసిపాలిటీ మేజర్ గ్రామపంచాయతీ గా రూపాంతరం చెందింది. ముక్క వీర రాఘవులు సర్పంచ్ గా కొనసాగిన కాలంలో పాత బస్టాండ్ పెన్జేరు కట్టకు రావడం తో దాని ఎదురుగా ఉన్న పంచాయతీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేశారు. దీంతో దొంతుల వాడలో ఉన్న వ్యాపారాలు గాంధీ చౌక్ ప్రాంతానికి తరలివచ్చి క్రమంగా బస్టాండ్ ప్రాంతంలో అంబేద్కర్ చౌక్ కేంద్రంగా కొనసాగుతున్నాయి. మంథని మున్సిపాలిటీగా ఏర్పడ్డ తర్వాత పట్టణం విస్తరించడంతోపాటు నూతన నిర్మాణాలు కొనసాగుతున్నాయి. కూరగాయల మార్కెట్ ప్రాంతం ఇరుకుగా మారడంతో పెరిగిన జనాభాకు అనుగుణంగా పట్టణ సుందరీకరణ లో భాగంగా రూ.7 కోట్లతో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను ఆధునికరించాలని మంథని ఎమ్మెల్యే ఐటీ మంత్రి





దుద్దిల్ల శ్రీధర్ బాబు నిధులు కేటాయించడంతో కూరగాయల మార్కెట్ ను తాత్కాలికంగా ఏర్పాటు చేశారు.

# సుందిల్లలో ఘనంగా మంత్రి శ్రీదర్ బాబు జన్మదిన వేడుకలు

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మే 30:** రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సుందిల్ల గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ చైర్మన్ కొరకొప్పుల సత్యనారాయణ గౌడ్, ముస్త్యాల గ్రామ సర్పంచ్ మహేష్,రామగిరి మండల కానీ కన్వీనర్ మహేశ్వరరావు,గ్రామ సర్పంచులు,ఉప సర్పంచ్ జనగామ సదానందం, సీనియర్ నాయకులు ఉట్ల గోపాల్ రెడ్డి,జనగామ బుచ్చిబాబు,ఉట్ల రాజిరెడ్డి, ముస్కుల పాపిరెడ్డి,గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్,గ్రామ దేవాదాయ ధర్మకర్త రేకుంట్ల రవి, యువజన నాయకుడు ఈగ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉదయం 8:30 గంటలకు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి,దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భక్తులకు,గ్రామ ప్రజలకు కాంగ్రెస్



కుటుంబ సభ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవలో



అంకితభావంతో ముందుకు సాగుతున్న దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చిరకాలం ప్రజాసేవ కొనసాగించాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

# కుక్కలు..కోతుల నుండి రక్షించాలి...

- **బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం.**





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 30** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిత్యం ప్రజలు కుక్కలు , కోతుల బారినపడి గాయాల పాలవుతున్నారు. ఈమధ్య కాలంలో మరి ఎక్కువ కావడం జరుగుతుంది. తారకరామ నగర్ లో ఒక బాబు ఊరు కుక్క దాడిలో కన్ను కోల్పోవడం జరిగింది. నిన్నటి రోజున హౌసింగ్ బోర్డు కాలనీలో ఒక చిన్న బాబుకు కుక్కల దాడిలో తీవ్ర గాయాలయ్యాయి. అయినా మున్సిపల్ పాలకవర్గం , అధికారులు మొద్దు నిద్ర నటిస్తూన్నారు. కుక్కల కోతుల విషయమై సమావేశాన్ని ఏర్పాటు చేయకపోవడం , అత్యవసర విషయాల వాటిని చర్చించక పోవడం చాలా బాధాకరం. విషయంపై ఇటీవలనే సుప్రీంకోర్టు వీధి కుక్కల ఎరివేతపై ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అయిన ప్పటికీ భువనగిరి పట్టణంలోని 18 , 35 వార్డులలో కుక్కలను మరియు కోతులను వెంటనే పట్టాలని లేనియెడల మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని భువనగిరి పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలక వర్గాన్ని హెచ్చరించడం జరిగింది. అలాగే భువనగిరి పట్టణంలో మెప్మా విభాగంలో భారీ అవినీతి జరిగిందని చాలా రోజులుగా ఆరోపణలు వస్తున్న మున్సిపల్ కార్యాలయం నుండి ఈరోజు వరకు కూడా ఎంత అవినీతి జరిగిందో పేపర్ ప్రకటన కానీ అవినీతి చేసిన అధికారుల మీద ఆర్పీల మీద ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఇప్పటివరకు ప్రజలకు తెలియజేయలేదు , మీరు వెంటనే అవినీతి చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని లేనియెడలో బిఆర్ఎస్ పార్టీ తరపున రానున్న రోజులలో పోరాటం చేస్తామని అధికార పార్టీని హెచ్చరించారు.

# గుర్రంపోడు లోని 'లిటిల్ ఛాంపియన్స్ స్కూల్'లో అడ్మిషన్స్ షురూ - చిన్నారుల భవిష్యత్తుకు పునాది - - కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్



**గుర్రంపోడు ప్రతినిధి (ప్రజావాణి):** మండల కేంద్రమైన గుర్రంపోడు లో విద్యా ప్రమాణాలకు పెట్టింది పేరైన లిటిల్ ఛాంపియన్స్ స్కూల్ లో 2026-27 విద్యా సంవత్సరానికి నర్సరీ నుండి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత చిన్నారులకు నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్య ను అందించడమే తమ లక్ష్యమని, "పుస్తకాలతో పాటు ఆటపాటలు, క్రాఫ్ట్, యోగా, నైతిక విలువలు నేర్పిస్తాం. ప్రతి పిల్లవాడినీ ఒక 'లిటిల్ ఛాంపియన్స్'గా తీర్చిదిద్దుతాం" అని ఆయన అన్నారు.

ప్రత్యేకతలు:

1. డిజిటల్ స్మార్ట్ క్లాసులు – పిల్లలకు అర్థమయ్యేలా యానిమేషన్ బోధన
2. 1: 30 టీచర్-స్టూడెంట్ రేషియో – ప్రతి పిల్లవాడిపై వ్యక్తిగత శ్రద్ధ
3. సేఫ్ ట్రాన్స్‌పోర్ట్ – గుర్రంపోడు పరిసర 10 గ్రామాలకు బస్ సౌకర్యం
4. స్పోకెన్ ఇంగ్లీష్, అబాకస్ – 1వ తరగతి నుండే ప్రత్యేక శిక్షణ
5. CCTV సెక్యూరిటీ + శుద్ధమైన తాగునీరు + ప్లే గ్రౌండ్.

తల్లిదండ్రులు స్కూల్‌కి వచ్చి వసతులు పరిశీలించి, టీచర్లతో మాట్లాడిన తర్వాతే అడ్మిషన్ తీసుకోవాలని సూచించారు.

అడ్మిషన్ల కోసం: లిటిల్ ఛాంపియన్స్ స్కూల్, మెయిన్ రోడ్, గుర్రంపోడు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 9000737009, 9849964336

# సీఎంఆర్ఎఫ్ చెక్కులతో బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం -- ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పంపిణీ.





**కొండాపూర్, మే 30 (ప్రజావాణి):** మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మల్కాపూర్ గ్రామానికి చెందిన ముత్తంగి యాదమ్మకు రూ. 40,500, అయ్యవారి సుదర్శన్‌కు రూ. 7,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం, ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, విజయేంద్ర రెడ్డి, కాసాల బుచ్చిరెడ్డి, నాయకులు దేవేందర్, లబ్ధిదారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు అందుతున్న సహాయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా

**(సిద్దిపేట జిల్లా నంగునూరు), మే 30:** నంగునూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శనివారం



ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో ఐటీ రంగ అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్న నాయకుడిగా శ్రీధర్ బాబు గుర్తింపు పొందారని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ చెలికాని యాదగిరి యాదవ్, బిసి సెల్ మండల అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, వార్డ్ మెంబెర్ రాగలకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగుల కనకయ్య,దాసరి కిషన్, తుపాకుల శ్రీనివాస్, సంధ బోయిన తిరుపతి, మహేందర్ రెడ్డి, దేవులపల్లి లక్ష్మణ్ దేవులపల్లి శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అమ్మ మాట -- అంగన్‌వాడి బాట కార్యక్రమం నిర్వహణ

- **చిన్నారుల అభివృద్ధికి అంగన్‌వాడి సేవలు ఎంతో కీలకం : ఐసీడీఎస్ సూపర్వైజర్ రమాదేవి**







**(సిద్దిపేట జిల్లా నంగునూరు), మే 30:** చిన్నారుల సమగ్ర అభివృద్ధి, ఆరోగ్యం,పోషకాహారం, ప్రాథమిక విద్యపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించేందుకు "అమ్మ మాట -- అంగన్‌వాడి బాట" కార్యక్రమాన్ని నంగునూరు మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రంలో శనివారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసీడీఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ, చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి అంగన్‌వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులను క్రమం తప్పకుండా అంగన్‌వాడి కేంద్రాలకు పంపించడం ద్వారా వారికి ప్రాథమిక విద్యతో పాటు పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, టీకాలు వంటి సేవలు అందుతాయని తెలిపారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే తల్లిదండ్రులు వారి ఆరోగ్యం, విద్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, వీ లక్ష్మి,R రాజ మల్లవ్వ చీ,విమల, S లక్ష్మి ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి: సీఐటీయూ



**సిద్దిపేట జిల్లా నంగునూరు, మే 30 (ప్రజావాణి ):**కార్మిక వర్గ హక్కుల పరిరక్షణకు కార్మికులు సంఘటితమై పోరాడాలని సీఐటీయూ మండల అధ్యక్షురాలు దేవులపల్లి బాల్ నరసవ్వ పిలుపునిచ్చారు. శనివారం నంగునూరు మండలంలోని పలు గ్రామాల్లో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జెండాను ఆవిష్కరించి నాయకులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం దేవులపల్లి బాల్ నరసవ్వ మాట్లాడుతూ కార్మిక వర్గ ఐక్యతే సీఐటీయూ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల సాధన, సంక్షేమం కోసం సంస్థ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. సమసమాజ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమించే శక్తిగా సీఐటీయూ ముందుకు సాగుతుందని తెలిపారు. నంగునూరులో జరిగిన కార్యక్రమంలో నాయకులు దేవమ్మ, నర్సింహులు, కళవ్వ, ఉప్పలయ్య,భాగ్యవ్వ, పర్శరాములు, దండు బాలనర్సవ్వ, సౌజన్య, విజయ తదితరులు పాల్గొన్నారు.

# గూడెం మధుసూదన్ రెడ్డి పెళ్లిరోజు వేడుకలు ఘనంగా







**మన సమగ్ర ప్రజావాణి మే 30 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు షేక్ దస్తగిరి చోటు మైనార్టీసీనియర్ నాయకులు మహమ్మద్ షకీల్ లడ్డుఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాకాయలు కాల్చి, కేక్ కట్ చేసి, శాలువా కప్పి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ దస్తగిరి మాట్లాడుతూ గూడెం మధుసూదన్ రెడ్డి దంపతులు ఇలాంటి పెళ్లిరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలకు సేవ చేస్తూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చార్మినార్, ఎక్స్ ప్రెస్ చీఫ్ బ్యూరో యాడ్ ఈ వి, నైన్ న్యూస ఇంచార్జ్ షేక్ మహబూబ్ నాయకులు అక్రమ్ పాషా జీవన మమ్మద్ ఖాదర జార్జ అబ్బరా ఖాన దత్తు మహమ్మద్ రఫీక ఇమామ్ బాయబీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది.

## సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా CBL పరిశ్రమలో సీనియర్ కామ్రేడ్ సంగమేశ్వర్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది



ఈ రోజు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానికశ్రీ పరిశ్రమ ప్రాంగణంలో సిఐటియు జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. బాగారెడ్డి మాట్లాడుతూ కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం సిఐటియు గత 56 సంవత్సరాలుగా నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. కార్మికుల జీవన ప్రమాణాల మెరుగుదల, కనీస వేతనాల అమలు, కార్మిక చట్టాల పరిరక్షణ, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కోసం సిఐటియు చేపడుతున్న ఉద్యమాలను కొనియాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికుల హక్కులపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టేందుకు కార్మికులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. సిఐటియు ఆశయాలను మరింత బలోపేతం చేస్తూ కార్మిక సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పర్మనెంట్ యూనియన్ కార్యదర్శి ప్రసన్న రావు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సురేష్ యూనియన్ నాయకులు మల్లారెడ్డి, చంద్రయ్య, విఠల్, విష్ణుగౌడ్, బీరప్ప, యశోద, నరేష్, మైపాల్, రమేష్, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి! సిఐటియు జిందాబాద్! ప్రపంచ కార్మికులారా ఏకం కండి!

# శ్రీధర్ బాబు కార్యదీక్షతో దూసుకెళ్తున్న ఐటీ రంగం

- సుల్తానాబాద్‌లో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణరావు పాల్గొని శుభాకాంక్షలు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 30**సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ, శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం నుంచి ఐదుసార్లు శాసనసభ్యుడిగా, రెండుసార్లు మంత్రిగా సేవలందిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా శ్రీధర్ బాబు సమర్థవంతంగా పనిచేస్తూ తెలంగాణను దేశంలోనే అగ్రగామి ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రముఖ ఐటీ సంస్థలు, పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువస్తూ యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని కొనియాడారు. శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి. దామోదర్‌రావు, డీసీసీ కార్యదర్శి మోబిన్, సాయిరి మహేందర్, పన్నాల రాములు, డి. శ్రీనివాసరావు, పల్లా సురేష్, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ కాపీ పత్రికల్లో ప్రచురించే విధంగా శీర్షిక, ఉపశీర్షికలు, వార్తా శైలితో రూపొందించబడింది.

# ఆగని మిల్లర్ల మాయాజాలం...?









**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 30 :**మిల్లర్ల మాయజాలానికి రైతన్నలు బలవుతున్నారు. ప్రభుత్వం ఒకవైపు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలని చెప్తున్నా ఆచరణలో మాత్రం రైతన్నలు నిలువ దోపిడీకి గురవుతున్నారు. ప్రతి సీజన్లో లక్షల క్వింటాళ్ల ధాన్యం తరుగు పేరిట కొనుగోలు కేంద్రాల్లో నొక్కేయడమే కాకుండా మిల్లర్లు సైతం తలుగు తీసి కాంటా పెట్టుకుంటున్నారు. దీంతో చాలా చోట్ల రైతన్నలు నిలువు దోపిడీకి గురవుతున్నారు. వరి , మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు అసలే ఆలస్యంగా ఏర్పాటు చేసిన అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తెచ్చిన ధాన్యాన్ని తరుగు పేరిట నిలువ దోపిడీకి గురి చేస్తున్నారు క్వింటాలకు 4 కిలోల నుంచి 10 కిలోల వరకు తరుగు తీస్తూ తూకం వేస్తున్నారని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు వచ్చినప్పుడు మాత్రం కింటాలకు నాలుగు కిలోలు మాత్రమే తరుగు తీస్తున్నట్లు నటిస్తున్నారు. ప్రతినిత్యం రైతులను తరుగు పేరిట నిలువు దోపిడీకి గురి చేస్తూనే ఉంటున్నారు. రైస్ మిల్లర్లు , అధికారులు , కొనుగోలు కేంద్రాల సెంటర్ నిర్వాహకులు సైతం కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీకి గురి చేస్తూనే ఉన్నారు. దీనితో రైతన్నలు నిలువునా నష్టపోతున్నారు. అధికారులకు చెప్పినా కూడా పట్టించుకోక పోవడంతో ధాన్యం కాంట కావడమే తమ కష్టాలు తీరుతాయని రైతులు సర్దుకు పోతున్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చిన రోజు నుంచి రైతన్నలకు తంతాలు తప్పడం లేదు. రైతులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అధికారులు చూడాలని ఒక వైపు జిల్లా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల సందర్భంగా చెబుతున్న ఆచరణలో మాత్రం అధికారులు అమలు చేయడం లేదు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో వరి ధాన్యం చేతికి రాగానే ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొలుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని భావిస్తున్న రైతన్నలకు అధికారులు , రైస్ మిల్లర్లు కుమ్మకై తరుగు పేరిట దోపిడీ చేస్తున్నారని రైతులు , ప్రతిపక్ష నేతలు , రైతు సంఘాల నాయకులు దోపిడీ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తెచ్చిన తరువాత తేమ శాతం వచ్చిన తర్వాతే ధాన్యాన్ని కాంటా పెడుతున్నారు. దీంతోపాటు మరికొంత కరువు తీయడం ఏమిటని రైతులు ఆగ్రహిస్తున్నారు. మిల్లర్ల వద్దకు వెళ్తే దాన్యం తరుగు ఏర్పడుతుందన్న సాకుతో రైతుల నుంచి బస్తాకు నాలుగు కిలోల చొప్పున తరుగు తీస్తున్నారు. దీంతో ఒక రైతు 50 క్వింటాల ధాన్యం పండిస్తే కొనుగోలు కేంద్రంలో తరుగు పేరిట క్వింటాల్ వరకు స్వాహా చేస్తున్నారని , రైతులు రైతు సంఘాల నాయకులు తీవ్ర స్థాయిలో మండి పడుతున్నారు. ధాన్యం కొనుగోలులో కొనుగోలు సెంటర్ నిర్వాహకులతో పాటు పర్యవేక్షణ చేస్తున్న అధికారులు , రైస్ మిల్లర్లతో చేతులు కలిపి రైతుల నుంచి తలుగుపెరిట నిలువు దోపిడీకి గురి చేస్తున్నారని రైతులు అంటున్నారు. ఉన్నతాధికారులు మాత్రం నామమాత్రంగా సూచనలు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. సీజన్లో వేల క్వింటాళ్ల న్యాయని తరుగు పెరిటా దోపిడీ చేసి ఆ డబ్బులను రైస్ మిల్లర్లు , అధికారులు పంచు కుంటున్నారని రైతులు ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ వ్యాపారులకు అమ్మితే ధర తక్కువ వస్తుండోచ్చు కానీ, తరుగు తీయరని రైతులంటున్నారు. కోనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని తరువు పేరిట దోపిడీ చేస్తున్న తీరును ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి దోపిడీకి పాల్పడు తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతన్నలు కోరుతున్నారు. ప్రతి సీజన్లో లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని తరుగు పేరిట జరుగుతున్న దోపిడీ రతంగానే జిల్లా ఉన్నతాధికారులు అరికట్టాలని రైతులు , రైతు సంఘాల నాయకులు , ప్రతిపక్ష నేతలు కోరుతున్నారు. ఇలాంటి దోపిడికి ఎవరైనా పాల్పడితే రైతులు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని సివిల్ సప్లై అధికారులు తెలిపారు. క్వింటాల్ కు రెండు కిలోలు మాత్రమే తరుగు తీసుకున్నారని ఎక్కువ మొత్తంలో తరుగు తీస్తే చర్యలు తీసు కుంటామని సివిల్ సప్లై అధికారులు అన్నారు. రైతులను నరసప్పకుండా చూస్తామని తెలిపారు.

# మేడిపండు మాదిరి విత్తనాలు.. లోపల నకిలీ అనుమానాలు...!

- భువనగిరిలో నకిలీ విత్తనాల జోరు.
- భయాందోళనలో జిల్లా రైతన్నలు.
- చోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు.
- చర్యలు తీసుకుని నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలి.








**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 30** వ్యవసాయ సీజన్ ప్రారంభానికి సన్నాహాలు జరుగుతున్న వేళ యాదాద్రి భువనగిరి జిల్లా రైతాంగంలో ఆందోళన నెలకొంది. గత ఏడాది నకిలీ , నాసిరకం విత్తనాల కారణంగా తీవ్ర నష్టాలను చవిచూసిన రైతులు ఈసారి కూడా అదే పరిస్థితి పునరావృతమవుతుందేమోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. భువనగిరి పట్టణంలో ఉన్న నకిలీ విత్తనాలకు సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని , రైతుల ప్రయోజనాలను కాపాడాలని రైతులు , వ్యవసాయ వర్గాలు కోరుతున్నాయి. గత ఖరీఫ్‌లో సరైన మొలక శాతం లేకపోవడం , ఆశించిన దిగుబడులు రాక పోవడం , అధిక పెట్టుబడులు పెట్టినా ఫలితం దక్కకపోవడం వంటి కారణాలతో అనేక మంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. ఈ నేపథ్యంలో రానున్న సీజన్ లోనూ నకిలీ విత్తనాలు మార్కెట్ లో చలామణి అయితే రైతులు మరింత అప్పుల ఊబిలో కూరుకు పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

అనుమానాలకు తావిస్తున్న విత్తనాల నాణ్యత..

జిల్లాలోని పలు ఎరువులు , విత్తనాల దుకాణాలకు చేరుతున్న కొన్ని విత్తనాల ప్యాకెట్ల నాణ్యతపై రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బయటకు ఒకే కంపెనీ , ఒకే బ్రాండ్‌కు చెంది నట్లుగా కనిపిస్తున్న ప్యాకెట్లలోని విత్తనాల పరిమాణం , రంగు , ఆకృతిలో స్పష్టమైన వ్యత్యాసాలు కనిపిస్తున్నాయని రైతులు చెబుతున్నారు. “మేడిపండు చూడు మేలిమిగా ఉండును.. పొట్ట విప్పి చూడు పురుగులు ఉండును” అన్న సామెతను తలపించేలా , పైకి అసలు ఉత్పత్తుల మాదిరిగానే కనిపించే ప్యాకెట్ల లో నాసిరకం లేదా అనుమానాస్పద విత్తనాలు ఉన్నాయనే సందేహాలు వ్యక్తమవు తున్నాయి. దీంతో రైతులు కొనుగోలు చేసే ప్రతి ప్యాకెట్ పై అనుమానంతోనే పరిశీలన జరుపుతున్న పరిస్థితి నెలకొంది.

రైతుల ప్రశ్నలకు సరైన సమాధానాలు లేవా...?

విత్తనాల పరిమాణంలో తేడాలపై కొందరు రైతులు సంబంధిత దుకాణదారులను ప్రశ్నించగా, “ప్యాకింగ్ సమయంలో పురుగులు రాకుండా ప్రత్యేక రసాయనాలు ఉపయోగించడం వల్లే ఇలా కనిపిస్తాయి” అంటూ వివరణ ఇస్తున్నారని సమాచారం. అయితే , ఈ సమాధానాలు రైతుల సందేహాలను నివృత్తి చేయలేకపోతున్నాయి. అసలు నాణ్యత , మొలక శాతం , విత్తనాల స్వచ్ఛతపై స్పష్టమైన హామీలు లేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల తనిఖీల పై పలు అనుమానాలు...

వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే జిల్లాలోని విత్తన , ఎరువుల దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు. నకిలీ విత్తనాల సరఫరా , అక్రమ నిల్వలు , నాణ్యత లేని ఉత్పత్తుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. విత్తనాల నమూనా లను సేకరించి ప్రయోగశాలల్లో పరీక్షలు నిర్వహించడం ద్వారా రైతుల్లో విశ్వాసం కల్పించాల్సిన అవసరం ఉందని రైతులు అభి ప్రాయపడుతున్నారు.

రైతు ప్రయోజనాలే ప్రాధాన్యం కావాలి...

వ్యవసాయం ఇప్పటికే వాతావరణ అనిశ్చితి , పెరుగుతున్న సాగు ఖర్చులు , మార్కెట్ ఒడి దుడుకులతో సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో నకిలీ విత్తనాల సమస్య రైతులకు మరింత భారంగా మారుతోంది. అందువల్ల వ్యవసాయ శాఖ , నాణ్యత నియంత్రణ అధికారులు , స్థానిక యంత్రాంగం సమన్వయం తో పనిచేసి రైతులు మోస పోకుండా చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు , ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

విత్తనంలో తేడా..దిగుబడిలో నష్టం...

రైతు జీవితంలో విషాదం కాకూడదు. అధికారులు అప్రమత్తమై నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాల్సిన సమయం ఆసన్నమైంది అని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న షాపులపై సరైన తనిఖీలు నిర్వహించి రైతాంగం నష్టపోకుండా చూడాలని కోరుతున్నారు.

# రాజనాలబండపై జోరుగా సత్యప్రమాణాలు

- శనివారం సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తులు





**చౌడేపల్లి, మే 30 (ప్రజావాణి):**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని సత్యప్రమాణాలకు ప్రసిద్ధి చెందిన రాజనాలబండ శనివారం భక్తులతో కిక్కిరిసింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. నిమ్మలపల్లి మండలం ఎర్రతివారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బురుజుమానిపల్లికి చెందిన ఎస్. వెంకటరమణ (చిన్న వీరప్ప కుమారుడు) పోగొట్టుకున్న సుమారు 15 గ్రాముల బంగారు కమ్మలు, కాళ్ల పట్టీలు తిరిగి లభించడంతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు తీర్చుకున్నారు. రాజనాలబండపై జరిగే సత్యప్రమాణాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని భక్తులు తెలిపారు. కుటుంబ, ఆస్తి వివాదాల పరిష్కారం కోసం పలువురు భక్తులు దేవుడి సాక్షిగా సత్యప్రమాణాలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ నిర్వాహకులు తాగునీరు, క్యూలైన్లు, పార్కింగ్ సదుపాయాలు కల్పించగా, ఎస్సై చిన్నారెడ్డప్ప ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టి శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

# పెద్దపల్లి జిల్లా బాల్య వివాహాల రహిత జిల్లాగా ప్రకటింపు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ఉల్లాస్ కార్యక్రమంతో 34,620 మంది మహిళలకు అక్షరాస్యత
- మహిళలపై అఘాయిత్యాల నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలని పిలుపు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 30:** పెద్దపల్లి జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన, మహిళా సాధికారత, మహిళల అక్షరాస్యత పెంపు కోసం చేపట్టిన కార్యక్రమాలు విశేష ఫలితాలను సాధించాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్నేహ కిశోర బాలికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల అభిప్రాయాలు, సూచనలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రజలతో చర్చించి, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రూపొందించే విధానాలే దీర్ఘకాలిక ఫలితాలను ఇస్తాయని పేర్కొన్నారు. మాక్ పార్లమెంట్‌లో పాల్గొన్న విద్యార్థినులు, మహిళలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించాలని సూచించారు. జిల్లాలోని అన్ని మహిళా సంఘాల్లో చదువు రాని మహిళలను ఉల్లాస్ కార్యక్రమం కింద నమోదు చేసి, సుమారు 5 వేల మంది వాలంటీర్ల సహకారంతో అక్షరాస్యత బోధించినట్లు తెలిపారు. మార్చి నెలలో నిర్వహించిన అక్షరాస్యత పరీక్షలకు 34,620 మంది మహిళలు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. మిగిలిన 35 వేల మంది మహిళలకు జూలై నెలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, వాలంటీర్లు, మహిళా సంఘాల ప్రతినిధులను అభినందించారు. అనంతరం జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, 14 మండలాల్లోని 263 గ్రామపంచాయతీలలో బాల్య వివాహాలు జరగడం లేదని ధృవీకరిస్తూ పెద్దపల్లి జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా అధికారికంగా ప్రకటించారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు, వివక్షను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మహిళల భద్రత, గౌరవ పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని ఈ సందర్భంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత శాఖల అధికారులు, స్నేహ కిశోర బాలికల సంఘం సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఒడి - అంగన్వాడి

- అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించండి.పోషక ఆహార లోపం లేకుండా చూసుకోండి.



**గరిడేపల్లి ప్రజావాణి మే 30:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను ప్రత్యేక దృష్టితో చూస్తూ, అంగన్వాడీల బలోపేతానికి అధిక నిధులను కేటాయిస్తున్నందున, సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై వున్నదని అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ అన్నారు. గరిడేపల్లి మండలం లోని గానుగబండ గ్రామం లో ఈ రోజు అంగన్వాడీల ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలలో పిల్లలను చేర్పించడం ద్వారా అనేక రకాల ప్రయోజనం పిల్లలకు కలుగుతుందని,అంగన్వాడీ ల ద్వారా ప్రతి రోజు పిల్లలకు పౌష్టిక ఆహారం ఇస్తారని, పౌష్టికహారం తీసుకోవడం ద్వారా పిల్లలలో పోషకాహారం లోపం లేకుండా చూసుకోవచ్చునని, నర్సరీ విద్యను కూడా అందిస్తున్నందున అర్హులైన పిల్లలను అందరిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె తల్లి తండ్రులను కోరారు.. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ పోకల వెంకమ్మ, అమరారపు సత్యవతి, జంగం అనిత,పిల్లల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కటకం వేణు



**గరిడేపల్లి ప్రజావాణి మే 30 :** భారీ నీటిపారుదల అండ్ సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు అయినటువంటి టైగర్ ఉత్తంకుమార్ రెడ్డి ఆశీస్సులతో గరిడపల్లి మండల సర్పంచులు ఫోరం అధ్యక్షుని ఎన్నిక గురించి చర్చించటం జరిగినది సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజి గౌడ్ అధ్యక్షతన జరిగిన గరిడపల్లి మండల సర్పంచ్లల ఫోరం అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగింది దీనికి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కటకం వేణు పొనుగోడు సర్పంచ్ ఉపాధ్యక్షులుగా అరుణ రమేష్ గారకుంట తండా సర్పంచ్ ప్రధాన కార్యదర్శిగా కీసర వెంకటరమణ బుచ్చయ్య వెంకట్రాంపురం సర్పంచ్ వీరు తోపాటు పాత కార్యవర్గాన్ని కొనసాగించడమైనది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు త్రిపుర అంజరెడ్డి మాజీ ఎంపీపీ కటికం ఆశా రమేష్ మాజీ ఎంపీపీ రంగనాథ్ మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ మరియు వివిధ గ్రామ శాఖ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పరమేశ్ సందీప్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు

# రాజనాలబండపై రాజకీయ రగడ

- బీసీవై--టీడీపీ నేతల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు



**మన ప్రజావాణి -- చౌడేపల్లి, మే 30:** పుంగనూరు నియోజకవర్గ రాజకీయాలు రాజనాలబండ వేదికగా మరోసారి వేడెక్కాయి. బీసీవై పార్టీ నాయకులు టీడీపీ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ సత్యప్రమాణాలకు సిద్ధమని సవాల్ విసరగా, టీడీపీ నాయకుడు మధుసూదన్ రాయల్ ఘాటుగా స్పందిస్తూ ప్రతి సవాల్ విసిరారు. దీంతో ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. రాజనాలబండ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బీసీవై నాయకులు మాట్లాడుతూ తమ పార్టీపై టీడీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు. బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తున్నామని, ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై పోరాటం చేస్తున్నామని తెలిపారు. అదే సమయంలో బీసీవై పార్టీకి వైఎస్సార్సీపీతో ఎలాంటి రహస్య ఒప్పందాలు లేవని స్పష్టం చేస్తూ, అలాంటి ఆరోపణలకు ఆధారాలు ఉంటే ప్రజల ముందుకు తీసుకురావాలని టీడీపీ నాయకులకు సవాల్ విసిరారు. రాజనాలబండ వద్ద ప్రమాణానికి రావాలని పిలుపునిచ్చినా సంబంధిత నాయకులు హాజరుకాలేదని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై టీడీపీ నాయకుడు మధుసూదన్ రాయల్ తీవ్ర స్థాయిలో స్పందించారు. బీసీవై నాయకులు నిజాయితీ గురించి మాట్లాడే ముందు వారి పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ స్వయంగా వచ్చి వైఎస్సార్సీపీ కోవర్ట్ కాదని రాజనాలబండ వద్ద ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. ఇతరులు కాకుండా ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకుడే ప్రజల ముందు సమాధానం చెప్పాలని అన్నారు అలాగే ఇటీవల నారా లోకేష్‌పై చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, రాజకీయ విమర్శలకు కూడా హద్దులు ఉండాలని సూచించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ డ్రామాలకు తెరదించాలని, ఆరోపణలు చేస్తే ఆధారాలు చూపాలని సవాల్ విసిరారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఆలయాలను, ప్రమాణాలను వాడుకోవడం సరికాదని మధుసూదన్ రాయల్ వ్యాఖ్యానించారు. శనివారం నిర్వహించిన ప్రమాణ కార్యక్రమానికి బీసీవై నాయకులు హాజరుకాలేదని, ప్రజల ముందు ఒకలా మాట్లాడి వాస్తవ పరిస్థితుల్లో మరోలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇరు వర్గాల మధ్య కొనసాగుతున్న ఆరోపణలు, ప్రత్యారోపణలు పుంగనూరు రాజకీయాలను మరింత వేడెక్కిస్తున్నాయి. రాజనాలబండ వేదికగా మొదలైన ఈ రాజకీయ సవాళ్లు రానున్న రోజుల్లో మరింత ఉద్ధృతం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం స్థానిక రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# చిన్నారి చరణ్యను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**ప్రజావాణి శాయంపేట:** మండలం పత్తిపాక గ్రామ ఉపసర్పంచ్, వార్డు మెంబర్ తుడుం స్రవంతి రాజు దంపతుల కూతురు చిన్నారి చరణ్య సారీ ఫంక్షన్ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి చిన్నారిని ఆశీర్వదించి, పట్టుచీర బహూకరించారు. చిన్నారి చరణ్య భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఆడపిల్లలను చదివించడం, సంస్కారంగా పెంచడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత. చరణ్య మంచి సంస్కారవంతురాలిగా ఎదగాలని కోరుకుంటున్నా” అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి వార్డ్ మెంబర్లు రమేష్, రాజు, మహేందర్, ప్రవీణ్, శ్రావణ్,వెంకటేశ్వర్లు, గంట శ్యాంసుందర్ రెడ్డి, మారెపల్లి నందం, బండ నారాయణరెడ్డి, వైద్యుల తిరుపతిరెడ్డి, పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, అంకేశ్వరపు మొగిలి,బండ రజనీకర్ రెడ్డి, పోతుగంటి సాంబరాజు నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం చరణ్య కుటుంబ సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# లయన్స్ క్లబ్ సెంటినరీ కాలనీ సేవలకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు

- అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ కు మెల్విన్ జోన్స్ మెడల్.





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మే 30:** రామగిరి మండలం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ సేవలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ చైర్ పర్సన్ లయన్ ఘట్టమనేని బాబురావు చేతుల మీదుగా క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్‌కు ప్రతిష్టాత్మక మెల్విన్ జోన్స్ మెడల్ సమాజ సేవలో విశేష కృషి చేస్తూ ముందంజలో కొనసాగుతున్న లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీకి మరో అరుదైన గౌరవం దక్కింది. క్లబ్ అధ్యక్షుడు లయన్ మేకల మారుతి యాదవ్‌కు లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ పేరుతో అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన మెల్విన్ జోన్స్ మెడల్ ను లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ చైర్ పర్సన్ లయన్ ఘట్టమనేని బాబురావు ఘనంగా ప్రదానం చేశారు. సుల్తానాబాద్‌లోని ఫోటో ఫామ్ రిసార్ట్‌లో జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన లయన్స్ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్ ఘట్టమనేని బాబురావు, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు, నిత్యావసర సరుకుల పంపిణీ,కంటి ఆపరేషన్లు, నేత్రదాన అవగాహన కార్యక్రమాలు, నేత్రాల సేకరణ తదితర సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు పిఎస్టి డైరెక్టర్స్ డా. శరణ్య యాదవ్,గంట వెంకటరమణ రెడ్డి,టీవీ సురేష్ బాబు, బుద్ధార్ది బుచ్చయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం క్లబ్‌లో సేవా కార్యక్రమాలతో పాటు నూతన సభ్యుల నమోదు ద్వారా సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన అధ్యక్షులు మేకల మారుతి యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ మెల్విన్ జోన్స్ మెడల్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ... తమ క్లబ్ సేవలను గుర్తించి ఇంతటి ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందించిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ చైర్ పర్సన్ ఘట్టమనేని బాబురావు,జిల్లా గవర్నర్ సింహరాజు కోదండరాములు, జిల్లా నాయకత్వానికి క్లబ్ సభ్యుల తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం క్లబ్‌లోని ప్రతి సభ్యుని సేవా తపనకు దక్కిన గుర్తింపని పేర్కొన్నారు. సేవే లక్ష్యం... సమాజమే కుటుంబం అనే నినాదంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.

# ఐడియల్ ఇండస్ట్రియల్ కంపెనీలో కార్మికుల ఇబ్బందులు

- పీఎఫ్,ఈఎస్ఐ అడిగితే ఉద్యోగాల నుంచి తొలగింపు.
- రోజుకు పది నుంచి పన్నెండు గంటల శ్రమదోపిడి చేస్తున్నారంటూ కార్మికుల ఆవేదన.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మే 30** రామగిరి మండల ముస్త్యాల గ్రామ పరిధిలోని ఐడియల్ ఇండస్ట్రియల్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కంపెనీలో పనిచేస్తున్న ముస్త్యాల గ్రామ కార్మికులు తమకు చట్టబద్ధంగా అందాల్సిన పీఎఫ్,ఈఎస్ఐ వంటి సంక్షేమ సదుపాయాల గురించి ప్రశ్నిస్తే యాజమాన్యం వేధింపులకు గురిచేస్తూ,ఉద్యోగాల నుంచి తొలగించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుకు 10 నుంచి 12 గంటలపాటు నిరంతరంగా పని చేయిస్తున్నప్పటికీ తగిన వేతనం,విశ్రాంతి సమయం, భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. కనీస కార్మిక హక్కులు కూడా కల్పించకుండా శ్రమదోపిడికి పాల్పడుతున్నారని వారు వాపోతున్నారు. పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రాథమిక హక్కులపై ప్రశ్నించిన వారిని టార్గెట్ చేసి బెదిరింపులకు గురిచేయడం,ఉద్యోగం నుంచి తొలగించడం వంటి చర్యలు కార్మికుల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. కుటుంబ పోషణ కోసం ఉద్యోగం కోల్పోతామనే భయంతో పలువురు నోరు మెదపలేక మౌనం పాటిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై కార్మిక శాఖ అధికారులు వెంటనే స్పందించి కంపెనీలో పరిస్థితులను పరిశీలించాలని,కంపెనీలో కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తే కంపెనీ యాజమాన్యం దురుసుగా ప్రవర్తిస్తుందని,కార్మిక శాఖ కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. కార్మిక హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఐడియల్ కంపెనీ యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర్ రావు,ముస్త్యాల గ్రామ సర్పంచ్ మహేష్, సుందిల్ల గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి, సుందిల్ల దేవాలయ చైర్మెన్ కోర కొప్పుల సత్యనారాయణ గౌడ్,తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చి బాబు,మాజీ సర్పంచ్ నడిపెల్లి రాజేశ్వర్ రావు,విజేందర్ రెడ్డి,మాజీ జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ సుందిల్ల సురేష్,తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాలు





**మన సమగ్ర ప్రజావాణి మే 30 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య, ఆద్వర్యం లో స్నేహ(బాలికల )సంఘాల సభ్యులకు మోడల్ పార్లమెంట్ నిర్వహించడం జరిగినది .శాసనపరమైన కార్యకలాపాల యొక్క ఒక విద్యాపరమైన అనుకరణ. ఇందులో పాల్గొనేవారు పార్లమెంట్ సభ్యులుగా, మంత్రులుగా, మరియు సభాపతిగా పాత్రలు పోషించి, విధానాలపై చర్చించడం, బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించడం, మరియు ప్రజాస్వామ్య ప్రక్రియను ముందుకు నడిపించడం వంటివి. ప్రధాన లక్షణాలుపాత్ర పోషణ: ఇందులో పాల్గొనేవారు నిర్దిష్ట రాజకీయ పాత్రలను పోషిదించారు, దీనివల్ల వారు తమ వ్యక్తిగత నమ్మకాలను తమ పార్టీ లేదా నియోజకవర్గం యొక్క వైఖరితో సమతుల్యం చేసుకోవలసి వస్తుంది. విధానపరమైన ప్రామాణికత: సమావేశాలు ప్రమాణం చేయడం, క్రమశిక్షణా అంశాలను లేవనెత్తడం మరియు “ప్రశ్నోత్తరాల సమయం” నిర్వహించడం వంటి నిజమైన పార్లమెంటరీ నియమాలను ప్రతిబింబిస్తాయి. అవగాహన: చట్టాలు ఎలా తయారవుతాయి, పార్లమెంటులో చర్చలు ఎలా జరుగుతాయనే దానిపై ప్రత్యక్ష అనుభవాన్ని. నైపుణ్యాలు: విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, పబ్లిక్ స్పీకింగ్ (ప్రసంగ నైపుణ్యం), విమర్శనాత్మక ఆలోచన పెంపొందుతాయి. ప్రజాస్వామ్య విలువలు: ప్రజాస్వామ్య నిర్ణయాలు, సహనం మరియు చర్చల ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. తరగతి గది నుండి జాతీయ స్థాయి వరకు విద్యార్థులకు రాజకీయ మరియు పౌర విషయాలపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాలు మాక్ పార్లమెంట్ ఏ విధంగా నిర్వహిస్తారో మరియు విద్యార్థులు దీనిని ఎలా అనుభవిస్తారో నిజమైన పార్లమెంటు సమావేశాలను లేదా చట్టసభల పనితీరును అనుకరించే విధంగా నిర్వహించడంజరిగినది ఈ కార్యక్రమంలో గౌ డిఆర్డిఓ అడిషనల్ డి ఆర్ డి ఓ విద్య.పోలీసుశాఖ అధికారులు డిపిఎంఎస్ ఏపీఎంఎస్ సిబ్బందిపాల్గొనారు.

## మాతా శిశు ఆస్పత్రి నిర్లక్ష్యంపై ఎమ్మెల్యేకు పుట్ట మధూకర్ సూటి ప్రశ్నలు





**మంథని నియోజక వర్గం, మే 30, ప్రజావాణి:** మంథని పట్టణంలోని మాతా శిశు ఆస్పత్రిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణితో కలిసి శనివారం సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, ఆస్పత్రిలో డాక్టర్ల కొరత కారణంగా గర్భిణులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. గత 33 నెలలుగా ఆస్పత్రి పరిస్థితులను ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు పట్టించుకోలేదని విమర్శించారు. అన్ని సౌకర్యాలతో నిర్మించిన ఆస్పత్రిలో వైద్యులను నియమించకపోవడం ప్రజల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పేద కుటుంబాలు ప్రసవాల కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి భారీ ఖర్చులు భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. మాతా శిశు ఆస్పత్రిలో తక్షణమే వైద్యులను నియమించి సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే మహిళలతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ఉచిత కుటుంబ సలహా కేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్...





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 30 :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో డి ఆర్ డి ఏ–ఎస్ ఇ ఆర్ పి ఆధ్వర్యంలో కమ్యూనిటీ నిర్వహణలో ఏర్పాటు చేసిన ఉచిత కుటుంబ సలహా కేంద్రం "జెండర్ రిసోర్స్ సెంటర్" ను మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి శనివారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కుటుంబ సమస్యలు , మహిళల హక్కులు , లింగ వివక్ష , గృహ హింస , ఆరోగ్యం , పోషకాహారంపై ఉచితంగా న్యాయ , మానసిక సలహాలు అందించడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మండల స్థాయి సోషల్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కేంద్రం పని చేస్తుందని , బాధితులు నేరుగా వచ్చి సేవలు పొందవచ్చని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ను మండల మహిళా సమాఖ్య సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ యాసిన్ నగేష్ , జడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్ , ఎంపీడీఓ దినకర్ , మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రసాల శిరీష , కార్యదర్శి ఏదునూరి వాణి , కోశాధికారి కవిత , ఏపీఎం పాశికంటి మల్లేశం , సీసీలు అఫ్సర్ , అలివేలు , మల్లేష్ , కవిత , అకౌంటెంట్ పుష్ప , జి ఆర్ సి సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు చొక్కా కుమారి , తిరుమల , సత్యలక్ష్మి , అంజమ్మ , మౌనిక , కవిత తదితరులు పాల్గొన్నారు.

## కొండెక్కిన కోడి మాంసం






**ప్రజావాణి మే 30 . (పుల్కల్ మండల్)** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న చికెన్ సెంటర్లలో చికెన్ ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి దీంతో సామాన్య ప్రజలు చికెన్ తినేందుకు తీవ్ర అష్ట కష్టాలు పడుతున్నారు చికెన్ సెంటర్ యజమానులు వారికి ఇష్టం వచ్చిన ధరలకు చికెన్ విక్రయించడం తో ధరల విషయంలో వారికి అడిగే నాధుడే లేకపోవడంతో వారికి ఇష్టం వచ్చిన ధరలకు విక్రయిస్తున్నారు అదేంటని అడిగితే అసలే వేసవి కాలం తమ కోళ్లు చనిపోతున్నాయని అందువలనే ధరలు పెరిగాయని యజమానులు తెగేసి చెబుతున్నారు దీంతో సామాన్య ప్రజలు చికెన్ తినేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు జిల్లాలో ఎక్కడ లేని విధంగా కేవలం పుల్కల్ మండల కేంద్రంలో చికెన్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి కావున ఇట్టి యజమానులపై గ్రామ సర్పంచ్ కానీ గ్రామ కార్యదర్శి కానీ వివిధ రాజకీయ పార్టీల నాయకులు అందరూ కలిసి ఇట్టి యజమానులపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు లేనియెడల అట్టి దుకాణదారులు మరింత ధరలను పెంచే అవకాశాలు లేకపోలేవని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారుద

## నల్లబెల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





**నల్లబెల్లి, మే 30 ప్రజావాణి :** నల్లబెల్లి మండలంలోని పలు గ్రామాల్లో అంగన్‌వాడీ, మహిళా సంఘాలు, మహిళా సమాఖ్య భవనాల నిర్మాణ పనులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపనలు చేశారు. బుచ్చిరెడ్డిపల్లి గ్రామంలో రూ. 12 లక్షల వ్యయంతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి, అర్షన్‌పల్లి (బొల్లోనిపల్లి) గ్రామంలో రూ. 12 లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కొండాపూర్ గ్రామంలో రూ. 10 లక్షలతో మహిళా సమాఖ్య భవనానికి, ముచింపుల గ్రామంలో రూ. 10 లక్షలతో మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన చేశారు. రేలకుంట గ్రామంలో కాకతీయ, శ్రీచైతన్య గ్రామైక్య మహిళా సంఘాల కోసం రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న భవన పనులను ప్రారంభించారు. అలాగే నాగరాజుపల్లె గ్రామంలో 12 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు సంఘాల కార్యకలాపాలకు శాశ్వత వసతులు అందుబాటులోకి రావడం అభివృద్ధికి దోహదపడుతుందని నాయకులు పేర్కొన్నారు.

# పుల్కల్ సర్పంచ్ జాడ ఎక్కడ

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మైమరిచిన గ్రామ సర్పంచ్
- ప్రజలకు అందుబాటులో లేని గ్రామ సర్పంచ్
- అక్కడ ఉద్యోగం ఇక్కడ సర్పంచ్ ఎంతవరకు సమంజసం
- తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు









**ప్రజావాణి మే 30 . (పుల్కల్ మండల్):** పుల్కల్ మండల కేంద్రంలో గత ఆరు నెలల క్రితం జరిగిన సావిత్ర ఎన్నికల్లో ఉల్కలు మళ్ల కేంద్రం నుంచి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన అభ్యర్థి లావణ్య కృష్ణారెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందారు దానికి నిదర్శంగా కుల్కల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిరంతరం ఉండవలసిన గ్రామ సర్పంచి ఏ ఒక్కరోజు కూడా ప్రజావు అందుబాటు లేకపోవడం ఎంతవరకు సమంజసం అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఎన్నికల ముందు అవినీత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పిన లావణ్య గారు కనీసం నెగ్గిన తర్వాత వారికి ఒకసారి కూడా పుల్కల్ గ్రామవైపు చూడకపోవడం ఎంతవరకు సమాజం అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఇట్టి విషయంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పరిస్థితి ఇలాగే ఉంటే గ్రామ అభివృద్ధి ఎలా కొనసాగుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు అంతేకాకుండా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పిన రామా సర్పంచ్ లావణ్య గారు ఎక్కడ ఉన్నారు ఎక్కడ దొరుకుతారు అనే సందేహంలో గ్రామస్తులు వారి రాక కోసం ఎదురుచూస్తున్నారు ఎందుకలా ముందు నేను ఒక ఆడపడుచును నా గ్రామాన్ని అన్యధాలుగా అభివృద్ధి చేస్తా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామని చెప్పిన లావణ్య గారు ఇప్పుడు ఎక్కడున్నారు కేవలం పట్టణాల కె పరిమితమైన ఇలాంటి సర్పంచులు గ్రామాన్ని ఏ విధంగా తీర్చిదిద్దుతారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా పంట పొలాల్లోకి రోడ్లు వేస్తామన్న హామీ ఎక్కడ మైమరిచారని గ్రామస్తులు అంటున్నారు సర్పంచ్ గ రోడ్లు వేస్తామన్న హామీ ఎక్కడ మైమరిచారని గ్రామస్తులు అంటున్నారు సర్పంచ్ గా గెలిచి ఆరు నెలలు గడుస్తున్నా గ్రామంలో ఇప్పటివరకు ఆరు రూపాయలు కూడా పెట్టండి ఇలాంటి సర్పంచు మాకొద్దు అని గ్రామస్తులు అంటున్నారు అంతేకాకుండా కేవలం హిందువులకే వర్తించిన గుడ్లు గోపురాలు కట్టడమే తప్ప ఇతర కులాలకు ఏమాత్రం న్యాయం చేయని సర్పంచు మాకొద్దని గ్రామస్తులు పదేపదే కోరుతున్నారు ఇప్పటికైనా గ్రామ సర్పంచ్ లావణ్య స్పందించి గ్రామ అభివృద్ధి కోసం అన్ని వర్గాలకు సమానం జరిగే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# ఎస్ఐఆర్-2026ను పూర్తి ఖచ్చితత్వంతో నిర్వహించాలి

- అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు కల్పించాలి
- ఓటర్ల జాబితా శుద్ధీకరణలో నిర్లక్ష్యానికి తావులేదు
- డూప్లికేట్, అనర్హ ఓటర్ల నమోదును అరికట్టాలి
- బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ పూర్తి చేయాలి
- క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారంలో పారదర్శకత పాటించాలి
- ఎస్ఐఆర్ ప్రక్రియపై ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలకు ఎన్నికల సంఘం దిశానిర్దేశం






**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 30 (ప్రజావాణి)** ఓటర్ల జాబితా ఎన్నికల ప్రక్రియకు పునాదిగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పిస్తూ అనర్హులు జాబితాలో చోటు చేసుకోకుండా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)–2026ను అత్యంత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శులు సంతోష్ కుమార్ దూబే, నవీన్ కుమార్ లు సూచించారు. శనివారం శ్రీశైలంలో నంద్యాల, కర్నూలు, ప్రకాశం, కడప జిల్లాల ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో ప్రత్యేక సమగ్ర సవరణ (SIR)–2026 అమలుకు సంబంధించిన సంసిద్ధత, కార్యాచరణ, ఫీల్డ్ స్థాయి విధివిధానాలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ శీష్ రామ్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం కార్యదర్శి సంతోష్ కుమార్ దూబే మాట్లాడుతూ ఎన్నికల జాబితా శుద్ధీకరణ (Electoral Roll Purification) నిరంతర ప్రక్రియ అని, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేసి డూప్లికేట్, మరణించిన, వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం – 1951లోని సెక్షన్–21 ప్రకారం ఎన్నికల సంఘానికి ప్రత్యేక సంక్షిప్త సవరణ నిర్వహించే అధికారం ఉందని వివరించారు. ఓటరుగా నమోదు కావాలంటే భారతీయ పౌరుడై ఉండటంతో పాటు 18 సంవత్సరాల వయస్సు పూర్తై ఉండాలని, సాధారణ నివాసిగా ఉండాలని, చట్టపరంగా అనర్హతలు లేకుండా ఉండాలని స్పష్టం చేశారు. ఆధార్ కార్డు కేవలం గుర్తింపు పత్రంగా మాత్రమే పరిగణించబడుతుందని, దానిని చిరునామా లేదా పుట్టిన తేదీ రుజువుగా స్వీకరించరాదని తెలిపారు. త్వరలో ప్రారంభమయ్యే ఎన్యుమరేషన్ ప్రక్రియలో బీఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శించి ఫారాలు పంపిణీ చేయాలని, తాళం వేసి ఉన్న ఇళ్లను కనీసం మూడు సార్లు సందర్శించి సంబంధిత వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఓటరు అందుబాటులో లేని పరిస్థితుల్లో నిర్దేశిత విధానాలను పాటిస్తూ ఫోటో ఆధారాలు, సందర్శన వివరాలు నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలు, ఫోటోలు, అనుబంధ పత్రాల సేకరణలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, లైవ్ ఫోటోలు సేకరించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఫారాల స్కానింగ్ సమయంలో సంతకాలు, వివరాలు స్పష్టంగా ఉండేలా చూసుకోవాలని, నిర్లక్ష్యం వల్ల భవిష్యత్తులో వివాదాలు తలెత్తే అవకాశం ఉందన్నారు.

ఓటర్ల జాబితాలో ఉన్న అనామలీలను గుర్తించి సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. డెమోగ్రాఫిక్ సిమిలారిటీ ఎంట్రీలు, బహుళ నమోదులు, తప్పు వివరాల నమోదు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. బీఎల్ఓ యాప్, ఈఆర్ఓ లాగిన్‌లలో కనిపించే హెచ్చరికలను నిర్లక్ష్యం చేయకుండా పరిశీలించాలని ఆదేశించారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా తయారీలో రేషనలైజేషన్ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని, ఓటర్లు తమ పోలింగ్ కేంద్రానికి సమీపంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఒకే కుటుంబ సభ్యుల పేర్లు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారంలో న్యాయబద్ధత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. దరఖాస్తుల ఆమోదం లేదా తిరస్కరణ సమయంలో సరైన కారణాలు నమోదు చేయాలని, ప్రతి నిర్ణయం ఎన్నికల సంఘానికి సమర్పించే డిజిటల్ అఫిడవిట్‌తో సమానమని గుర్తుంచుకోవాలన్నారు. అర్హుడైన ఓటరు అనవసరంగా జాబితా వెలుపల ఉండకుండా, అనర్హుడు చొరబడకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. రాజకీయ పార్టీల బీఎల్ఏలతో తరచూ సమావేశాలు నిర్వహించి ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ఏఎస్‌డీ (Absent, Shifted, Dead) జాబితాలను క్రమం తప్పకుండా పంచుకోవాలని సూచించారు. ఫామ్–6, 7, 8లతో పాటు క్లెయిమ్‌లు, అభ్యంతరాల వివరాలను నిబంధనల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం మరో కార్యదర్శి నవీన్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియ దేశవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతోందని, ఇప్పటివరకు దాదాపు 60 శాతం ఓటర్ల కవరేజీ పూర్తైందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా ఎన్నికల జాబితాల నాణ్యత మెరుగుపడటంతో పాటు ఓటర్ల భాగస్వామ్యం కూడా పెరిగిందని చెప్పారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సందేహాల నివృత్తికి ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను చివరి రోజులకు వాయిదా వేయకుండా ప్రారంభ దశ నుంచే వేగవంతంగా చేపట్టాలని, అవసరమైతే రాజకీయ అనుబంధాలు లేని వాలంటీర్ల సహకారాన్ని వినియోగించుకోవచ్చని సూచించారు. ముందస్తుగా పనులు పూర్తి చేస్తే లోపాలను సరిదిద్దుకునేందుకు తగిన సమయం లభిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీశైలం భూమిపై ఉన్న కైలాసంగా ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక క్షేత్రమని పేర్కొన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్వో) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ చేపట్టాలని ఆదేశించారు. ఒకే కుటుంబంలో ఉన్న ప్రతి ఓటరికి ప్రత్యేకంగా ఫారమ్ అందజేయాలని, అనంతరం వాటిని సేకరించి తప్పనిసరిగా డిజిటలైజ్ చేయాలని సూచించారు. ఫారమ్‌లపై ముందుగానే ఫోటో ముద్రించి ఉన్నప్పటికీ తాజా ఫోటోగ్రాఫ్‌ను తప్పనిసరిగా సేకరించాలని, ఫోటో అందుబాటులో లేని సందర్భాల్లో దీూాం యాప్ ద్వారా మాత్రమే కొత్త ఫోటో తీసి నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. డిజిటలైజేషన్ సమయంలో సంబంధిత ఫోటోను ఎన్యూమరేషన్ ఫారమ్‌కు అనుసంధానం చేయాల్సి ఉంటుందని చెప్పారు.

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బీఎల్ఓలు, బూత్ స్థాయి ఏజెంట్లు పరస్పర సమన్వయంతో పనిచేయడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు వెంటనే బూత్ స్థాయి ఏజెంట్ల నియామకాన్ని పూర్తి చేయాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్ రోజుకు 50 వరకు ఎన్యూమరేషన్ ఫారమ్‌లను సమర్పించే అవకాశం ఉందని, దీనికి ఎటువంటి గరిష్ట పరిమితి లేదన్నారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల దశలో రోజుకు 10 చొప్పున దరఖాస్తులు సమర్పించవచ్చని, అయితే మొత్తం ప్రక్రియలో గరిష్టంగా 30 వరకు మాత్రమే అనుమతి ఉంటుందని వివరించారు. ప్రస్తుతం రెండు రాజకీయ పార్టీలు మాత్రమే బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాయని తెలిపారు. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ 70 నుంచి 75 శాతం వరకు పూర్తయిందని, మిగిలిన అన్‌మ్యాప్డ్ ఓటర్ల వివరాల కోసం భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా సేకరించాలని ఆదేశించారు. ఆధార్ కార్డు కేవలం గుర్తింపు పత్రంగా మాత్రమే పరిగణించబడు తుందని, అది నివాస ధ్రువీకరణ లేదా జనన తేదీ నిర్ధారణ పత్రంగా చెల్లదని స్పష్టం చేశారు. అందువల్ల అన్‌మ్యాప్డ్ ఓటర్ల నుంచి అవసరమైన అన్ని ఆధారాలను సేకరించి రికార్డులను పూర్తి చేయాలని సూచించారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా వెలుపల మిగిలిపోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎన్యూమరేషన్ ఫారమ్ తిరిగి అందిన తర్వాత మాత్రమే సంబంధిత ఓటరు పేరు ముసాయిదా ఓటర్ల జాబితాలో నమోదు చేయబడుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల మండిపాటు



**మంథని నియోజక వర్గం(కాటారం), మే 30 ప్రజావాణి:** మాజీ జెడ్పీటీసీ పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. కాటారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రైతులను రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోవాలని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయవద్దని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ, మద్దతు ధర, బోనస్ అందిస్తూ రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రజా సమస్యలను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నాయని ఆరోపించారు. సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయీభవ ట్రస్టు విద్యార్థులలో చెరగని ముద్ర..

- విజయీభవ ట్రస్ట్ సేవలు అభినందనీయం..
- ప్రభుత్వ పాఠశాలల ప్రతిభావంతులకు అవార్డుల ప్రదానం.
- ప్రముఖ సినీ నటుడు, మిమిక్రీ ఆర్టిస్ట్ (ఫన్‌స్టార్) శివారెడ్డి.





**కోదాడ, మే 30/ ప్రజావాణి** ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని ప్రముఖ సినీ నటుడు, మిమిక్రీ ఆర్టిస్ట్ (ఫన్‌స్టార్) శివారెడ్డి కొనియాడారు. శనివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో విజయీభవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయీభవ ప్రతిభ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కోదాడ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 250 మంది ఉత్తమ విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. చారు గుండ్ల ప్రవీణ రాజశేఖర్ సభా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శివారెడ్డి మాట్లాడుతూ విజయీభవ ట్రస్ట్ ద్వారా అందుతున్న విద్యా సేవలు అద్వితీయమని, ఇవి విద్యార్థుల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తాయని పేర్కొన్నారు. పేద విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, మానసిక వికాసం పెంచేందుకు వ్యక్తిత్వ వికాస పాఠాలు బోధించడంతో పాటు, ఫలితాలు వచ్చాక ఇలా ప్రతిభ అవార్డులతో సత్కరించడం సమాజానికి ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయీభవ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు నీలా సత్యనారాయణ, గౌరవ సలహాదారు పైడిమర్రి సత్య బాబు, అవోపా జిల్లా అధ్యక్షులు ఇమ్మడి రమేష్, ఆర్యవైశ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు గరిణే ఉమామహేశ్వరి శ్రీధర్,విజయీభవ ట్రస్ట్ సలహాదారులు పందిరి సత్యనారాయణ, యాదా శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి వంగవీటి లోకేష్ , కోశాధికారి ఇరుకుల్ల చెన్నకేశవరావు, సభ్యులు వెంపటి వెంకటరమణ, పట్టి నరేందర్, చీదేళ్ల హనుమంతరావు, దేవరశెట్టి శంకర్, మహిళా సభ్యులు ఓరుగంటి రమాదేవి,చిట్టిప్రోలు పద్మావతి,వంకాయల స్వాతి,కొండూరు మాధవి,వంగవీటి సత్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై స్పందించిన నంద్యాల పార్లమెంటు ఎంపీ శ్రీమతి బైరెడ్డి శబరికి. స్టేట్ యూనియన్ సెంటల్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం. సమస్యలపై వినతిపత్రం



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 30 ( ప్రజావాణి )** శ్రీశైలం గెస్ట్ హౌస్ నందు. స్టేట్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం ఆమని కలిసి వినతి పత్రం ఇచ్చి ఆమెతో మాట్లాడుతూ శ్రీశైల పుణ్యక్షేత్రానికి అనేక రాష్ట్రాల నుండి రోజురోజుకు భక్తులు సంఖ్య పెరుగుతూ వస్తుంది రోడ్డు విస్తరణ లేకపోవడంతో భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కేంద్ర ప్రభుత్వం గుర్తించి నేషనల్ హైవే రోడ్డును నాలుగు రహదారుల నేషనల్ హైవే శాంక్షన్ అయ్యలాగా తమరి కృషి చేశారు అయితే దోమల పెంట నుండి శ్రీశైలం వరకు మధ్యన డివైడర్ వేసి రోడ్డు నిర్మించాలి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలి రోడ్డు నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన మొదలుపెట్టాలి అందుకు తమరు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి దోర్నాల నుండి శ్రీశైల పుణ్యక్షేత్రానికి రోజు రోజుకి భక్తుల తాకిడి పెరిగిపోతుంది దోర్నాల శిఖరం చెక్ పోస్ట్ రాత్రి 9 గంటలకు మూసి చేయడం వలన భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఫారెస్ట్ లో చెక్ పోస్ట్ సమయం రాత్రికి 9 గంటలకు కాకుండా 10 గంటలకు పెంచాలి ఉదయం 6 గంటలది 5 గంటలకు తగ్గించాలి. మన అమరావతి రాజధాని కావడంతో అనేక సమస్యలపై రాజధాని కి వెళ్లాల్సి వస్తుంది స్థానిక ప్రజలు భక్తులు విజయవాడ గుంటూరు వైజాగ్ తిరుపతి వెళ్లాలంటే చెక్ పోస్ట్ దాటుకుని వెళ్లాలి. అయితే 9 గంటల తర్వాత రాత్రి అది సాధ్యం కాదు కావున తమరి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కరించాలి అదేవిధంగా శ్రీశైల పుణ్యక్షేత్రానికి లక్షల వేలమంది భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తుంది ఇక్కడున్న సెల్ ఫోన్ టవర్లు సిగ్నల్ చాలా దారుణంగా ఉన్నాయిఎప్పుడు పోతాయో తెలియని పరిస్థితి నల్లమల్ల అడవుల్లో నిరంతరం విఐపి తాకిడి జరుగుతూ వస్తుంది కావున ఇవి దృష్టిలో పెట్టుకొని సెల్ ఫోన్ల టవర్ల సిగ్నల్ పెంచాలి అందుకు తమరు ఈ సమస్యలను పరిష్కరించే విధంగా తమరు చర్యలు చేపట్టాలి ఆదివాసి చెంచి గిరిజనులు ఇప్పటికీ నల్లమల్ల అడవుల్లో నివాసముంటున్న చెంచు గిరిజనులకు మౌలిక వసతులు లేవు తాగడానికి నీళ్లు సరిగా లేవు వైద్యము అందట్లేదు ఉపాధి లేదు చెంచు గిరిజనులను అభివృద్ధి చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టుకు గిరిజనులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి చెంచులను అభివృద్ధి చేయాలని.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సున్నిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 30 పడకల హాస్పిటల్ ఉన్నప్పటికీ పేద ప్రజలకు సరి అయిన వైద్యం అందట్లేదు ఆపరేషన్ థియేటర్ మూతబడి ఐదు సంవత్సరాలు కావస్తుంది ఎక్స్రే ప్లాంట్ ఉన్నప్పటికీ రేడియో గ్రాఫర్ లేకపోవడంతో అది మూత పడింది శ్రీశైలం లింగాల గట్టు సుండి పెంట అలాగే క్షేత్రానికి వచ్చే భక్తులు నల్లమల్ల ఘాట్ రోడ్లో ప్రమాదం జరిగితే శ్రీశైలం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొస్తారు ఇక్కడ సరైన వైద్య మందక ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారు ప్రధానమైన కారణం నిపుణులైన డాక్టర్లు లేకపోవడం సరైన వైద్య సదుపాయాలు లేకపోవడం గైనకాలజీ డాక్టర్లు లేకపోవడంతో చాలామంది గర్భిణీ స్త్రీలు ఘాట్ రోడ్లో మార్గం మధ్యలో డెలివరీలు కాలేక ప్రాణాలు పోగొట్టుకున్నారు డాక్టర్స్ కి సరైన సదుపాయాలు ఫ్యామిలీస్ లేకపోవడం ఎమర్జెన్సీగా చూసే నిపుణులైన నిపుణులైన డాక్టర్లు లేకపోవడం దీనికి బలమైన కారణం ఇంత పెద్ద హాస్పిటల్ ఉన్నప్పటికీ కనీసం అంబులెన్స్ సదుపాయం లేదు ఇక్కడున్న ప్రజలు ప్రాణాలు అరిచేతులు పెట్టుకొని బ్రతుకుతున్నారు కాను ఇక్కడున్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు మెరుగైన ప్రజలకు వైద్య సేవలు అందేలా తమరు ఇక్కడున్న హాస్పిటల్ లో వసతులు కల్పించేలా. వైద్య ఆరోగ్యశాఖ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మంత్రుల దృష్టికి తీసుకెళ్లాలి ఈ సమస్యలు మీ ద్వారా పరిష్కరింపబడిన చూడాలి సమస్యలపై స్పందించిన ఆమె ఈ సమస్యలను. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కరింపబడలా చూస్తానని ఆమె తెలిపారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్









**నల్గొండ జిల్లా ప్రతినిధి (ప్రజావాణి) :**నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయం లో పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు ఎస్.ఐ ఖలీలుద్దీన్ ఖాన్, ఏ.ఎస్.ఐ లు మట్టయ్య, రమేష్, యాదగిరి, శేఖర్ రెడ్డి ల రిటైర్మెంట్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని, రిటైర్ అవుతున్న అధికారులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం పాటు క్రమశిక్షణతో, అంకితభావం తో సేవలు అందించిన అధికారుల కృషి వల్లే సమాజంలో శాంతి భద్రతలు పటిష్టంగా కొనసాగుతున్నాయని అన్నారు. ప్రజల రక్షణ కోసం కుటుంబాలకు దూరంగా ఉంటూ, పగలు రాత్రి తేడా లేకుండా సేవలు అందించి, పూర్తి ఆరోగ్యంతో పదవి విరమణ పొందడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. పోలీసు ఉద్యోగం కేవలం ఒక విధి మాత్రమే కాకుండా ప్రజల పట్ల బాధ్యతతో కూడిన సేవ అని పేర్కొంటూ, రిటైర్మెంట్ అనేది ఉద్యోగానికి మాత్రమేనని, పోలీస్ కుటుంబంతో అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు. ఎలాంటి ఆపద వచ్చినా జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రిటైర్ అవుతున్న అధికారులు తమ సేవా కాలంలో చూపిన నిబద్ధత యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తుం దని ఎస్పీ పేర్కొన్నారు. రిటైర్మెంట్ అనంతరం కుటుంభం సభ్యుల తో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం రిటైర్ అయిన అధికారులకు జ్ఞాపికలు, శాలువాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,ఏ.ఓ శివ ప్రసాద్, ఎస్బి సీఐ ఆది రెడ్డి, ఆర్.ఐ సంతోష్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు జయ రాజు, పోలీస్ సిబ్బంది, రిటైర్ అవుతున్న అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కందురు లో కల్తీ ఎరువుల వివాదం

- రైతుల ఆందోళన.. రూ.18 వేలు వెనక్కి ఇచ్చిన దుకాణ యజమాని
- 10 లక్షలు డిమాండ్ చేశారంటూ సంచలన ఆరోపణలు
- ల్యాబ్ రిపోర్ట్ లేకుండానే షాపు సీజ్ చేస్తామంటున్న అధికారులపై విమర్శలు

**సోమల, మే** అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం కందూరు గ్రామపంచాయతీలో కల్తీ ఎరువుల వ్యవహారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామంలోని ఓ ఎరువుల దుకాణంలో విక్రయించిన ఎరువులు నాసిరకంగా ఉన్నాయని ఆరోపిస్తూ పలువురు రైతులు ఒక్కసారిగా షాపు ఎదుటకు చేరుకుని ఆందోళన చేపట్టారు. రైతులు పెద్దఎత్తున నిలదీయడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా షాపు యజమాని రైతులకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. తాను ఎరువులను తయారు చేయలేదని, ఇతర ప్రాంతం నుంచి కొనుగోలు చేసి రైతులకు సరఫరా చేశానని తెలిపారు. రైతులకు ఎలాంటి అన్యాయం చేయాలనే ఉద్దేశం తనకు లేదని, ఎరువుల వల్ల పంటలకు నష్టం జరిగితే తాను బాధ్యత వహిస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే రైతులు మాత్రం తాము చెల్లించిన మొత్తాన్ని వెంటనే తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడంతో, రైతు చెల్లించిన రూ. 18 వేల మొత్తాన్ని యజమాని తిరిగి వెనక్కి ఇచ్చినట్లు తెలిసింది. ఈ వ్యవహారం మొత్తం షాపులోని సీసీ కెమెరాల్లో రికార్డు అయినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, సంబంధిత కంపెనీ ప్రతినిధులు ఎరువుల శాంపిళ్లు టెస్టింగ్ కోసం తీసుకెళ్తామని చెప్పి షాపు యజమానిని మధ్యలో వేరే దారికి తీసుకెళ్లారని, అక్కడ ముందే ప్రణాళిక ప్రకారం కొందరు రైతులను సమీకరించి తనపై ఒత్తిడి తెచ్చారని యజమాని ఆరోపించారు. ఈ సందర్భంగా రూ. 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అక్కడి నుంచి ఆటోలో కందూరుకు చేరుకున్నానని యజమాని తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ ఏవోకు వాట్సాప్ ద్వారా సమాచారం అందించినట్లు చెప్పారు. అయితే రాజకీయ నాయకుల ఒత్తిళ్ల కారణంగా వ్యవసాయ శాఖ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు. ఎటువంటి ల్యాబ్ రిపోర్ట్ రాకముందే షాపును సీజ్ చేస్తామని ఏవో హెచ్చరించారని, "మీ షాపుపైనే కంప్లైంట్ వచ్చింది కాబట్టి చర్యలు తప్పవు" అంటూ ఒత్తిడి తీసుకొస్తున్నారని యజమాని వాపోయారు. షాపులోని కొంత స్టాక్‌ను ల్యాబ్ పరీక్షల కోసం పంపించాలని అధికారులు పట్టుబడుతున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో అసలు కల్తీ ఎక్కడ జరిగిందో గుర్తించి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని షాపు యజమాని కోరుతున్నారు. తాను కూడా సరుకు కొనుగోలు చేసిన వ్యక్తినేనని, అసలు తయారీదారులు లేదా సరఫరాదారులపై దర్యాప్తు చేయకుండా నేరుగా తనపై చర్యలు తీసుకోవడం అన్యాయమని వాపోయారు. మరోవైపు రైతులు మాత్రం తమ పంటలు దెబ్బతింటే తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే నమూనాలను పరీక్షించి నిజానిజాలు బయటపెట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన ప్రస్తుతం కందూరు గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. రైతులు, వ్యాపారులు, రాజకీయ నాయకుల మధ్య మాటల యుద్ధానికి దారితీస్తుండటంతో అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## గంగాపురిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు





**మంథని, నియోజక వర్గం, మే 30 ప్రజావాణి:**మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురిలో గత కొన్ని రోజుల నుండి కరెంట్ సమస్య నెలకొని ఉంది. సదరు సమస్యను తెలియజేయడంతో గంగాపురి కి వచ్చిన విద్యుత్ శాఖ అధికారులు ఏ డి, ఏ ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటాం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఓడ్నాలశ్రీనివాస్, కౌన్సిలర్ పెంటరి రాజు, నూకల కమల్ తో పాటు స్థానిక నాలుగో అవార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతిరమేష్ బాబు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**మంథని నియోజక వర్గం, మే 30, ప్రజావాణి:**మంథని పట్టణంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మంత్రి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా, మున్సిపాలిటీ, మార్కెట్ యార్డ్‌లలో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి స్వీట్లు పంచుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బస్టాండ్‌లో ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు, గాజులపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర, నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న సేవలను కొనియాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరెంటు షార్ట్ సర్క్యూట్



**గరిడేపల్లి ప్రజావాణి మే 30:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ శుక్రవారం వచ్చిన ఈదురు గాలుల వలన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ జరిగిందన్నారు. తదుపరి ఎలక్ట్రిషన్ ను పిలిపించి మొత్తం చెక్ చేయించగా ఆసుపత్రిలో ఉన్నటువంటి ఫ్యాన్లు లైట్లు కాలిపోయాయని చెప్పారు. ఆస్పత్రిలో ఉన్నటువంటి మెడికల్ ఆఫీసర్ రూమ్ వార్డు మరియు ల్యాబ్,అదేవిధంగా చిన్నపిల్లల నిరోధక టీకాల యొక్క గదిలో కూడా షార్ట్ సర్క్యూట్ జరిగి కరెంట్ నిలిచిపోవడం జరిగింది. తాత్కాలికంగా మెడికల్ ఆఫీసర్ రూమ్ మరియు వ్యాధి నిరోధక టీకాల రూమ్ మరియు మీటింగ్ హాలుకు సప్లై ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయం గురించి డాక్టర్ జిల్లా అధికారులకు కూడా తెలియపరచడం జరిగింది.

## మెప్మా ఆధ్వర్యంలో నిరక్షరాస్యత నిర్మూలన అవగాహన సదస్సు







**చండూర్ ప్రతినిధి (ప్రజావాణి) :**శనివారం చండూర్ మున్సిపల్ ఆఫీస్ పక్కన గల పిఆర్ గెస్ట్ హౌస్ నందు మెప్మా అధ్వర్యంలో " ఉల్లాస్" (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ అన్ ఇన్ సొసైటీ) కార్యక్రమము పై నిరక్షరాస్యత మహిళలకు, వాలాంటిర్ లకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా మాట్లాడుతూ వాలంటీర్లుగా ఉపాధ్యాయులు, విద్యార్దులు, అంగన్ వాడి, ఆశా కార్యకర్తలు, ఇతరులు ఎవరైనా బోధించుటకు ముందుకు రావాలని తెలియజేయడమైనది. ప్రధానంగా చదవడం, రాయడం సులభతరమైన పద్ధతిలోనే పుస్తకాలు ఉండటం జరిగిందని, వారికీ అనుకూలమైన సమయంలోనే చదువు చెప్పగలరు అని వాలాంటిర్ లకు చెప్పడం జరిగింది. అలాగే మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చుటకు వాలంటీరీగా ముందుకు వచ్చిన వాలంటీర్లుకు అభినందనలు తెలుపుతూ ప్రధానంగా చదవడం, రాయడం నేర్పించాలని పేర్కొనటమైంది. "విద్యాదానం -- మహాదానం" అని ఇంకా ఎవరైనా ముందుకు వచ్చి ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ తెలియజేయడమైంది. ఈ కార్యక్రమములో పిడి మెప్మా జి. శ్రీనివాసన్, మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం, డిఎమ్సి కె. శివాజీ, మెప్మా టిఎమ్సి ఎన్. సరిత, వాలంటీర్లు, మహిళలు పాల్గొనడం జరిగింది.

## సొంత ఖర్చుతో బోరు వేయించిన మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



**కౌటాల, ప్రజావాణి మే 30:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని సాండ్గాం గ్రామ ప్రజల తాగునీటి సమస్యను సిర్పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తన సొంత ఖర్చుతో పరిష్కరించారు. వేసవి తీవ్రతతో పాటు భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో గ్రామంలో తీవ్రమైన తాగునీటి కొరత ఏర్పడింది. ఈ సమస్యను గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే కోనప్ప దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. అయితే పది రోజులు గడిచినా అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ప్రజల ఇబ్బందులను గుర్తించిన కోనప్ప స్వయంగా ముందుకు వచ్చి తన సొంత నిధులతో గ్రామంలో బోరుబావిని వేయించారు. బోరుబావిలో పుష్కలంగా నీరు రావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో రోజులుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా తమ నీటి కష్టాలను తీర్చిన మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు



**మంత్రి నియోజక వర్గం, మే 30, ప్రజావాణి:**మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరుతూ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ప్రజా సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి మహిళల ఆర్థికాభివృద్ధికి సహకారం అందిస్తాం

- మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి







**జమ్మికుంట మే 30 (ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉమెన్స్ వీక్ కార్యక్రమం శనివారం జమ్మికుంట పట్టణ సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మెప్మా ఇంచార్జి టి.ఎం.సి. మల్లీశ్వరిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సమాఖ్యలు ఉత్తమ సంఘాలకు పురస్కారం అందించారు కొత్త సంఘం ఫార్మేషన్ లోన్ మేళా కార్యక్రమం నిర్వహించగా, 16 సంఘాలకు సంబంధించిన 1కోటి 95లక్షల జంబో చెక్ అందించారు రానున్న రోజుల్లో మహిళా సంఘాల సభ్యులు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న మేము అందుకు అన్ని విధాల సహకరిస్తామని వారు అన్నారు అనంతరం సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారుఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఆర్ ఎం మదర్ మేనేజర్ రాజేందర్ మున్సిపల్ కౌన్సిలర్లు కొలుగూరి సురేష్ చుంచు రమాదేవి చందా రాజు ఫిరోజ్ పాతకాల మౌనిక శ్రీపతి స్వర్ణలత మంద రాధ ఎగిత సుజాత దిడ్డి కోమల సి.ఎల్.అర్పిలు జ్యోతి మంజుల పట్టణ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కవిత గీత స్వర్ణరేఖ టి.ఎల్.ఎఫ్.ఆర్పి అర్పిలు ఓబీలు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాటలను పరిశీలించిన అదనపు కలెక్టర్...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 30 :**జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు. శనివారం రోజు కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పనులు అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వేడుకలు నిర్వహించే ప్రాంగణం , జెండా ఆవిష్కరణ స్థలం , పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఏర్పాట్లు , విద్యుత్ , పారిశుధ్య సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా , సక్రమంగా నిర్వ హించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు , అధికారులు , ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి , కలెక్టరేట్ ఏవో అంజిరెడ్డి ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 16వ వార్డును సందర్శించిన మున్సిపల్ చైర్మన్ దిలీప్

- ప్రజలు నీటి సమస్య డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతుంటే కౌన్సిలర్ గా పోటీ చేసిన అభ్యర్థి పుల్లూరి ప్రశాంత్







**జమ్మికుంట మే 30 (ప్రజావాణి):**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి 16వ వార్డ్ లో ఉన్న ప్రజలు నీటి సమస్య డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతుంటే కౌన్సిలర్ గా పోటీ చేసిన అభ్యర్థి పుల్లూరి ప్రశాంత్ రాత్రి 7.30గశీ.ని లకు చైర్మన్ తో ఫోన్ చేసి వార్డ్ సమస్యలు చెప్పడం జరిగింది. దీనికి వెంటనే స్పందించిన చైర్మన్ వార్డ్ కి వచ్చిన సందర్భంగా పుల్లూరి ప్రశాంత్ శాలవా తో సన్మానం చేసి అనంతరం బోడికల రాజు వార్డ్ లో ఉన్న సమస్యలను వినతి పత్రం ద్వారా అందజేయడం జరిగింది అది చదివిన చైర్మన్ స్పందించి వార్డ్ లో ఉన్న ముక్యులతో మహిళాలతో మాట్లాడి వీధి-విధి తిరుగుతూ మురికి కాలువలు కట్టిస్తానని బోరింగులు రిపేరు చెపిస్తానని నీటి వసతిని కల్పిస్తానని నాది పూర్తి భాద్యత అని హామీ ఇచ్చారుఈ కార్యక్రమములో ఆర్ పి బోడికల శ్రీలత కాంటెస్ట్ అభ్యర్థులు బోడికల రాజు ఎల్కపల్లి రాజేష్ తిప్పరపు రాజానర్సింహా తిరుపతి శ్రీనివాస్ వార్డ్ సభ్యులు రాం రాజబాబు శనిగరపు సంపత్ పరందుల వీరభద్రయ్య శనిగరపు రవి సముద్రాల సంపత్ రాజు పోచయ్య రాజేష్ నర్సయ్య కార్తీక్ శ్రీనివాస్ తిరుపతి ఏలీయా మహిళలు యువత విద్యార్థులు వృద్ధులు శానిటేషన్ ఇన్స్పెక్టర్ పంప్న?డ్రైవర్స్ కార్మిక సిబ్బంది అందురు పాల్గొని వార్డ్ లో సుడిగాలి పర్యటన చేసారు

# పదవి విరమణ పొందిన పోలీసులను సన్మానించిన జిల్లా ఎస్పీ...

- పదవికి మాత్రమే విరమణ బాధ్యతకు కాదు.
- వీలైనంతవరకు ప్రజలకు సేవ చేయండి ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 30** పదవి విరమణ పొందిన పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ పోలీస్ కార్యాలయంలో శనివారం రోజు ఘన సన్మానం. బీబినగర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తునా ఏఎస్ఐ రవి కుమార్ , ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వర్తిస్తునా ఏఎస్ఐ కేశవరెడ్డి తమ విధి నిర్వహణను విజయ వంతంగా పూర్తి చేసుకొని పోలీస్ సర్వీస్ నుండి పదవీ విరమణ పొందారు వాళ్ల సుదీర్ఘమైన , నిస్వార్థమైన సేవలను గౌరవిస్తూ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ఐపీఎస్ , పదవీ విరమణ పొందిన అధికారులను శాలువాల తో సత్కరించి , జ్ఞాపికలను అందజేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో వారు చూపిన ప్రతిభను ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రిటైర్డ్ అధికారులకు తమ నూతన జీవితం ప్రశాంతంగా సాగాలని శుభాకాంక్షలు తెలియజేశారు. "ఇన్నాళ్లు మీరు క్రమశిక్షణతో ప్రజల కోసం రాత్రింబవళ్లు శ్రమించారు. ఇకపై మీ విలువైన సమయాన్ని కుటుంబ సభ్యులతో గడపండి. వీలైనంతవరకు స్థానిక ప్రజలకు మీ విలువైన సలహాలు సూచనలు ఇస్తూ వాళ్ళని మోటివేట్ చేయాలని , మీ భవిష్యత్తు జీవితాన్ని కుటుంబం తో కలిసి ఎంతో సంతోషంగా , ఆనందోత్సాహాలతో , ఆరోగ్యంగా గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ , పోలీస్ అధికారులు , సిబ్బంది , రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొని , వారికి సుఖ సంతోషాల తో కూడిన విశ్రాంత జీవితం లభించాలని ఆకాంక్షించారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తిని విద్యార్థుల్లో పెంపొందించాలి...

- మాక్ పార్లమెంట్ నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం.
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 30** ప్రజాస్వామ్య స్ఫూర్తిని విద్యార్థుల్లో పెంపొందించడమే లక్ష్యంగా మాక్ పార్లమెంట్ నిర్వహణ ఉద్దేశ్యం అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శనివారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ – గ్రామీణా భివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్నేహ సంఘాల సభ్యుల మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హక్కులు , బాలికల భద్రత , విద్య , ఆరోగ్యం , పరిశుభ్రత , సామాజిక సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎంపికైన బాలికలు సభాపతి , మంత్రులు , ప్రతిపక్ష సభ్యులు , ప్రజా ప్రతి నిధుల పాత్రలను పోషిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా అనుభవించారు. సభా నిర్వహణ , చర్చలు , ప్రశ్నోత్తరాల ద్వారా తమ ఆలోచనలను ధైర్యంగా వ్యక్తపరిచారు. మాక్ పార్లమెంట్లో విద్యార్థులు బాలల హక్కుల పరిరక్షణ , బాల్య వివాహాల నిర్మూలన , బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన , బాలికల భద్రత , విద్యా సౌకర్యాలు , ఆరోగ్య సేవలు , పోషకాహారం , తాగునీరు , పారిశుద్ధ్యం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు తమ హక్కులు , బాధ్యతల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని , నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. యుక్త వయసు బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందే ఈ స్నేహ సంఘాలు అని , ప్రతి గ్రామ పంచాయతీలో ఈ సంఘాలు ఏర్పాటు అయ్యాయన్నారు. బాలికల రక్షణ , సంరక్షణ కింద బాల్య వివాహాల నిర్మూలనకు 1098 చైల్డ్ లైన్ నంబర్ లో సంప్రదించాలని అన్నారు. బాలికలు విద్య , ఆరోగ్యం , భద్రతతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోవాలని , తమ భవిష్యత్తును తామే నిర్మించుకునే స్థాయికి ఎదగాలని సూచించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ యుక్త వయసు బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందే ఈ స్నేహ సంఘాలు అని , ప్రతి గ్రామ పంచాయతీలో ఈ సంఘాలు ఏర్పాటు చేశారు. ఈ బాలికలు విద్య , ఆరోగ్యం , భద్రతతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని , తమ భవిష్యత్తును తామే నిర్మించుకునే స్థాయికి ఎదగాలని సూచించారు. జీవితంలో ఏ రంగాన్ని ఎంచు కున్నా కష్టపడి పనిచేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. అనంతరం మాక్ పార్లమెంట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా శిశు సంక్షేమ అధికారి నర్సింహారావు , అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్ , డి ప్యూటీ సీ ఈ ఓ శ్రీనివాస్ , ఇతర సంబంధిత అధికారులు , సిబ్బంది , ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# కూరగాయల 'మంట'... సామాన్యుడి వంటింట్లో కలకలం

- ఆకాశాన్నంటిన ధరలు.. పప్పుచారుతోనే పొట్ట నింపుకుంటున్న కుటుంబాలు
- ఉత్పత్తి తగ్గుదలతో కూరగాయలకు రెక్కలు.. కొనుగోళ్లు తగ్గి వ్యాపారులకూ కష్టకాలం



**బెజ్జంకి,మే 30(ప్రజావాణి):**వంటింటి ఖర్చులను నియంత్రించు కోవడం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు రోజురోజుకూ సవాలుగా మారుతోంది. నిత్యావసర వస్తువుల ధరల భారం నుంచి ఇంకా కోలుకోకముందే కూరగాయల ధరలు ఒక్కసారిగా భగ్గుమనడంతో ప్రజల జీవనం మరింత భారమైంది. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రైతు బజార్తో పాటు స్థానిక మార్కెట్లలో కూరగాయల ధరలు రెండు నుంచి మూడు రెట్లు పెరగడంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తీవ్రమైన ఎండల ప్రభావంతో కూరగాయల దిగుబడులు గణనీయంగా తగ్గిపోవడం, మార్కెట్కు వచ్చే సరుకు పరిమాణం పడిపోవడం వల్ల డిమాండ్కు అనుగుణంగా సరఫరా లేక ధరలు అమాంతం పెరిగాయి. కూరగాయలు కొనడమే భారంగా మారడంతో అనేక కుటుంబాలు వాటి వినియోగాన్ని తగ్గించి పప్పు దినుసులు, చారులతోనే సరిపెట్టుకునే పరిస్థితి ఏర్పడింది.

**మూడింతలైన ధరలు**

ఇరవై రోజుల క్రితం వరకు అందుబాటులో ఉన్న కూరగాయలు ప్రస్తుతం సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరాయి. టమాటా కిలో రూ.10--15 నుంచి రూ.50--60కు చేరుకోగా, పచ్చిమిర్చి రూ.100 వరకు పలుకుతోంది. వంకాయలు రూ.80, కాకరకాయ రూ.80, క్యారెట్ రూ.80, కొత్తిమీర రూ.100, మునగకాయలు రూ.120కు చేరుకోవడం గృహిణులను ఆందోళనకు గురిచేస్తోంది. ఇతర కూరగాయల ధరలు కూడా రెండింతల నుంచి మూడింతల వరకు పెరగడంతో నెలవారీ బడ్జెట్లు తారుమార వుతున్నా యి.

**వంటింటిపై అదనపు భారం**

ఇప్పటికే విద్యుత్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు కూరగాయల ధరల పెరుగుదల మరింత భారంగా మారింది. సగటు కుటుంబానికి నెలకు వెయ్యి రూపాయలకుపైగా అదనపు వ్యయం అవుతోందని వినియోగదారులు చెబుతున్నారు. ముఖ్యంగా రోజువారీ కూలీ పనులపై ఆధారపడే పేద కుటుంబాలు కూరగాయల కొనుగోలుకు వెనుకంజ వేస్తున్నాయి.

**కొనుగోళ్లు తగ్గి వ్యాపారులకూ నష్టమే**

ధరలు పెరిగినప్పటికీ వ్యాపారులకు ఆశించిన లాభాలు దక్కడం లేదు. హోల్సేల్ మార్కెట్లలోనే అధిక ధరలకు సరుకు కొనుగోలు చేయాల్సి వస్తుండగా, రిటైల్ మార్కెట్లో వినియోగదారులు కొనుగోళ్లు తగ్గించడంతో అమ్మకాలు మందగించాయి. దీంతో చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. "ధరలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు అవసరమైనంత మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. గతంతో పోలిస్తే అమ్మకాలు గణనీయంగా తగ్గాయి" అని వ్యాపారులు వాపోతున్నారు.

**ధరల నియంత్రణపై చర్యలు ఎప్పుడు?**

వేసవి ప్రభావం తగ్గి కొత్త పంటలు మార్కెట్కు వచ్చే వరకు ధరలు ఇదే స్థాయిలో కొనసాగే అవకాశముందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోవైపు ధరల నియంత్రణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, మార్కెట్లో సరఫరాను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వినియోగదారులు కోరుతున్నారు. కూరగాయల ధరల పెరుగుదలతో సామాన్యుడి వంటింట్లో మంటలు రేగుతుండగా, ఉపశమనం ఎప్పుడొస్తుందోనన్న ఆందోళన ప్రజల్లో నెలకొంది.

# శవాలపై వ్యాపారం చేయడం ఎంతవరకు న్యాయం

- మున్సిపాలిటీలో వైకుంఠ రథం పేరుతో జరుగుతున్న వసూళ్లపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం
- జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూదరి రేణుక శివకుమార్ గౌడ్

**జమ్మికుంట మే 30 (ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపాలిటీలో వైకుంఠ రథం పేరుతో జరుగుతున్న వసూళ్లపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది ఒక కుటుంబంలో మరణం సంభవిస్తే వారు ఇప్పటికే తీవ్ర విషాదంలో ఉంటారు. అలాంటి సమయంలో అంతిమయాత్ర కోసం ఉపయోగించే వైకుంఠ రథానికి రూ.1000 చొప్పున వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయిఈ డబ్బులు అధికారికంగా రసీదు ఇచ్చి తీసుకుంటున్నారా మున్సిపాలిటీ ఖాతాల్లో జమ అవుతున్నాయా లేక ప్రజల దుఃఖాన్ని అవకాశంగా మార్చుకొని కొందరు వ్యక్తులు అక్రమంగా వసూళ్లు చేస్తున్నారాప్రజల పన్నుల డబ్బులతో కొనుగోలు చేసిన లేదా ప్రజా సేవ కోసం ఏర్పాటు చేసిన వైకుంఠ రథాలు సేవ కోసం ఉన్నాయా లేక ఆదాయం కోసం ఉన్నాయా ఒక మనిషి చనిపోతే శివైక్యం పొందాడుఅని గౌరవించే మన సంస్కృతిలో అదే శవాన్ని ఆధారంగా చేసుకొని డబ్బులు వసూలు చేయడం మానవత్వానికే మచ్చ. బాధలో ఉన్న కుటుంబాల కన్నీళ్లపై సంపాదించే ప్రతి రూపాయి సమాజానికి సిగ్గుచేటుజిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులువిజిలెన్స్ శాఖ అవినీతి నిరోధక శాఖ వెంటనే స్పందించి ఈ వసూళ్లపై సమగ్ర విచారణ జరపాలి. ప్రజల నుండి ఒక్క రూపాయి కూడా వసూలు చేస్తే దానికి సంబంధించిన పూర్తి వివరాలను బహిర్గతం చేయాలి. అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలిమరణం ఒక వ్యాపారం కాదు అంతిమయాత్ర ఒక ఆదాయ మార్గం కాదుమానవత్వం ముందు డబ్బు చిన్నదిశవాలపై వసూళ్లు ఆపండి ప్రజా సేవలను ప్రజలకే అందించండి



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఉద్దాన గ్రామాల్లో పైసలుంటే పంచాయితీ సర్పంచ్ లకు అధికారము స్వంతం తప్పదు..

- త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఏకగ్రీవాలకోసం అప్పుడే ఆర్థిక మంతనాలు సాగుతున్నాయి.
- లక్షల్లో అశ చూపి అర్థిక ఏకగ్రీవాలకు రంగము సిద్ధము
- ఇరు పార్టీల పెద్దలు ఏకగ్రీవాల కోసము భారీ ఎత్తున సన్నాహాలు ?
- ఏకగ్రావాలు జరిగిన పంచాయితీలకు సర్కార్ నజరానా?










**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ప్రభుత్వము అతి త్వరలో నిర్వహినున్న స్థానిక ఎన్నికలకు సంబంధించి ఇక్కడ రాజకీయ సందడి జరుగుతుంది.పలాస ఉద్దనముము లోని పంచాయతీలు అలాగే మండల టెరీ టోరిల్ ప్రాదేశిక ఎన్నికల్లో రానున్నాయి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచేందుకు అయా గ్రమాల్లోని అదికార, ప్రతిపక్ష పార్టీలు సర్పంచ్ పీఠాలు దక్కించు కోవడానికి ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేస్తున్నారు..అధికారం కోసం పార్టీలకు అతీతంగా సర్పంచ్ కూర్చిని ఆర్థిక అండతో దక్కించుకునేందుకు ఆశావా హాలు ప్రయత్నాలు చేస్తున్నారు.. ఇందుకు సంబంధించి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 'ఏకగ్రీవాల' కోసం ఇటీవల కాలంలో బేరసారాలు, వేలం పాటలు విపరీతంగా పెరిగిపోయాయి. రూ. 50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఆఫర్లు, నజరానాలు ప్రకటించి పోటీలో ఉన్నవారిని బుజ్జగించడం లేదా డబ్బులతో ఒప్పించడం వంటివి జరుగుతున్నాయనీ తెలుస్తుంది.. ఇప్పటి నుంచే బేరసారాలు, వేలం పాటలకు రంగము సిద్ధము చేశారు.భారీ ఆపర్లు వెనుక వాస్తవాలు ఇలా ఉన్నాయి.సర్పంచ్ లేదా వార్డు మెంబర్ పదవులను ఏకగ్రీవం చేయడానికి గ్రామ పెద్దలు, నాయకులు ఆశావహులకు భారీగా డబ్బు ఆశజూపుతున్నారు.డబ్బు చెల్లింపులు: ఏకగ్రీవానికి అంగీకరించే అభ్యర్థులకు గ్రామస్తులు లేదా రాజకీయ నాయకులు రూ. 10 లక్షల నుంచి రూ. కోటి వరకు సమర్పించుకుంటున్నారు. ప్రోత్సాహక నిధులు: గతంలో ఏకగ్రీవమయ్యే పంచాయతీలకు ప్రభుత్వాలు ప్రత్యేకంగా నజరానాలు (డబ్బులు) ప్రకటించాయి. దీనిని ఆసరాగా చేసుకుని, గ్రామాల్లో అనధికారికంగా బేరసారాలు ఊపందుకున్నాయి.

ఏకగ్రీవాల వల్ల జరిగే నష్టాలు:

ప్రజాస్వామ్యానికి విఘాతం: గ్రామాల్లో పోటీ పడే హక్కును, ప్రజలకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునే అవకాశాన్ని ఈ బేరసారాలు దెబ్బతీస్తాయి.

ఆర్థిక అవినీతికి పునాది: లక్షలు, కోట్లు ఖర్చు పెట్టి పదవిని కొనుగోలు చేసినవారు.. అధికారంలోకి వచ్చాక ఆ డబ్బును రికవరీ చేసుకోవాలనే ఆలోచనతో అవినీతికి పాల్పడే అవకాశం ఉంటుంది.స్థానిక సంస్థల ఎన్నికలలో ఇలాంటి వేలం పాటలను, బేరసారాలను అరికట్టడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం కఠినమైన నిబంధనలు, మార్గదర్శకాలను జారీ చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అక్రమాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

# ప్రజల సమస్యలు పరిష్కరించని మంథని ఎమ్మార్వో.




**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని ఎమ్మార్వో ప్రజల సమస్యలు పరిష్కరించడం లేదని నాయిని సంతోష్ అన్నారు అతని మాట్లాడుతూ నేను మంతని ఎమ్మార్వో ఆఫీస్ లో ఎమ్మార్వోకు ఫిర్యాదు చేయడానికి వెళితే నా సమస్య వినకుండా నా ఫిర్యాదు తీసుకోకుండా నన్ను ఒకరి దగ్గర నుంచి మరొకరి దగ్గరికి తింపి చాలా ఇబ్బంది పెట్టారు ప్రజల సమస్యలు వినకుండా ఎమ్మార్వో ప్రజలను పట్టించుకోకుండా ఉండడం బాధాకరం . ఉదయం 11 గంటలు దాటిన విధుల్లో ఉండాల్సిన సిబ్బంది అందుబాటులో లేకపోవడం వచ్చిన ప్రజల సమయాన్ని ఏ మాత్రం విలువ చేయకపోవడం పరిపాలన కు నిదర్శనం ప్రజలకు సేవ చేయాల్సిన కార్యాలయాలు ప్రజలను గెంటివేసే కేంద్రాలుగా మారితే ప్రజాస్వామ్యానికి అర్థమేంటన్నారు ఎమ్మార్వో ఆఫీసులో జరుగుతున్న ఈ నిర్లక్ష్య వైఖరి మారకుంటే త్వరలో ఎమ్మార్వో పై కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని నాయని సంతోష్ అన్నారు.

ఎమ్మార్వో ను వివరణ కోరగా. నాయన సంతోష్ చెప్పింది అబద్ధం అతను వచ్చినప్పుడు నాకు టెలిగ్రామ్ కాన్ఫిరెన్స్ ఉండే అప్పుడు నేను ఫిర్యాదు తీసుకోలేకపోయాను అయినా ఇన్వార్డ్ లోఇవ్వ మని చెప్పాను అతని చెప్పిన వినకుండా ఇలా చేయడం కరెక్ట్ కాదని అన్నారుద

# గంజాయి నిర్మూల లక్ష్యంగా నార్కోటి డాగ్ 'రోలెక్స్' తనిఖీలు..



**గరిడేపల్లి ప్రజావాణి మే 30:**జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు అని ఎస్సై తెలిపారు. గంజాయి లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో మండల కేంద్రంలో హోటల్స్, టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూరగాయల దుకాణాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించామని అన్నారు. ప్రస్తుత సమాజంలో గశీజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించి ఉపయోగించేవారు ఉన్నా సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# జమ్మికుంట మున్సిపాలిటీలో ప్రజల ప్రశ్నలకు సమాధానం ఎవరు చెబుతారు

- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిపై ఇంతకాలంగా చర్చలు జరుగుతుంటే వాటిని పూర్తిగా ఖండించే ఆధారాలు గానీ లేక చర్యలు తీసుకున్న వివరాలు
- ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి చుట్టూ ఇన్ని ఆరోపణలుఇన్ని చర్చలు ఇన్ని ఫిర్యాదులు




**జమ్మికుంట మే 30 (ప్రజావాణి):**జమ్మికుంట మున్సిపాలిటీలో ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి చుట్టూ ఇన్ని ఆరోపణలుఇన్ని చర్చలు ఇన్ని ఫిర్యాదులు వినిపిస్తున్నా సంబంధిత శాఖలు ఇప్పటివరకు ప్రజలకు స్పష్టమైన సమాధానం ఎందుకు ఇవ్వడం లేదుప్రజలు అడుగుతున్నప్రశ్నలుఒక్కటేఅన్నిఆరోపణలుఅసత్యమైతేఅధికారికంగాఎందుకుప్రకటించడంలేదుఆరోపణల్లో నిజం ఉంటే బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదుప్రజావాణిలో పదేపదే ఫిర్యాదులుఅందజేస్తున్నామనిప్రజలుచెబుతున్నారుఅయినప్పటికీ సంబంధిత అధికారులు విచారణ పురోగతిపై ప్రజలకు సమాచారం ఎందుకు ఇవ్వడం లేదువిజిలెన్స్ శాఖ ఏమితేల్చిందిఏసీబీ శాఖ ఏమి తేల్చిందిమున్సిపల్ పరిపాలన శాఖఏమితేల్చిందిజిల్లా యంత్రాంగం ఈ అంశంపై ఏ నిర్ణయం తీసుకుందిఈ ప్రశ్నలకు సమాధానాలు లేకపోవడం వల్లే ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయి ఒక సాధారణ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిపై ఇంతకాలంగా చర్చలు జరుగుతుంటే వాటిని పూర్తిగా ఖండించే ఆధారాలు గానీ లేక చర్యలు తీసుకున్న వివరాలు గానీ ప్రజలకు ఎందుకు అందుబాటులో లేవుప్రజల మనసుల్లో ఇప్పుడు ఒకే ప్రశ్న వినిపిస్తోందినిజం ఏమిటి ప్రజాధనానికి సంబంధించిన అంశాల్లో పారదర్శకత ఉండాలి ప్రజలు చెల్లించే పన్నులతో నడిచే వ్యవస్థలో ప్రతి రూపాయికి లెక్క ఉండాలి. ఆరోపణలు నిజమా కాదా అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించడం సంబంధితశాఖలబాధ్యతఅందువల్ల జిల్లా కలెక్టర్ విజిలెన్స్ అధికారులు ఏసీబీ అధికారులు మున్సిపల్ పరిపాలన శాఖ ఈ వ్యవహారంపై సమగ్ర నివేదికను ప్రజలకు వెల్లడించి, ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలి. తప్పులు చేసిన వారు ఎవరైనా ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలిఆరోపణలు నిరాధారమైతే ఆ విషయాన్ని కూడా స్పష్టంగా ప్రకటించాలి ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ప్రజల హక్కుఆ ప్రశ్నలకు సమాధానం చెప్పడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతజమ్మికుంట ప్రజలు సమాధానం కోరుతున్నారునిజం ఏమిటో ప్రజలకు తెలియజేయాల్సిన సమయం ఆసన్నమైంది

# అత్యవసర అనారోగ్య సమయాల్లో బ్లడ్ అవసరానికి స్పందించిన కిక్కర్ డిల్లీ రావు

- నాలుగు యూనిట్లు బ్లడ్ సేకరణ జరిగింది ..
- బైనపల్లి కేశవ రావు సహకారముతో ఒక యూనిట్ బ్లడ్ సేకరణ జరిగింది..
- సహకారము చేసిన వారందరికీ అభినందనలు
- సామాజిక అబివృద్ధి కార్యకర్త కిక్కర దిల్లీరావు







**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో పలాస మండలము బొడ్డపాడు గ్రామానికి చెందిన అనారోగలుతో బాధ పడుతున్నా వారికి అవసరమైన బ్లడ్ సేకరణ జరిగిందనీ డిల్లీ రావు తెలిపారు.పలాస మండలము బొడ్డపాడు గ్రామ వాస్తవ్యులకు అత్యవసరం రక్తం అవసరం నిమిత్తం శ్రీకాకుళం లోని జేమ్స్ కు వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. డొనేట్ చేసిన వారిలో బైనపల్లి ప్రణాయ్, బడ్డీ సంతోష్, జోగ నవీన్ మరియు తాను కూడా సహాయము చేయడం జరిగింది. మొత్తం నాలుగు యూనిట్లు అందించడం జరిగింది. అలాగే ఒక యూనిట్ విషయంలో బైనపల్లి కేశవరావు సహాయాన్ని తీసుకోవడం జరిగింది. తాను చెప్పిన వెంటనే స్పందించిన వీరందరికి ప్రత్యేక హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. అలాగే నీలావతి బొంగు రాజు కు కూడా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. జీఇ ఎం ఎస్ లో మెడికల్ స్టూడెంట్ గా విధులు నిర్వహిస్తున్న బొడ్డపాడు గ్రామ పురోహితులు స్వర్గీయ శ్రీ అంపోలు మల్లికార్జునరావు గమనవరాలు అమృత (యమున గారి కూతురు ) మాకు సహాయ సహకారం అందివ్వడం జరిగింది. ఆమెకు కూడా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను.. కిక్కర ఢిల్లీరావు . సామజిక కార్యకర్త. బొడ్డపాడు గ్రామ పంచాయతీ..


# బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సూచించారు




**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,మే30:**99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా వారోత్సవాల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బాలల మాక్ పార్లమెంట్ -స్నేహ కౌమార బాలికలతో బాలల హక్కుల సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ.విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిగమించవచ్చని దానికి విద్యార్థులు తమ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థి దశ నుండే సమాజంపై అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు.అసెంబ్లీ,పార్లమెంటరీ సమావేశాల్లో చర్చించే విషయాలపై కూడా అవగాహన కల్పించుకోవాలని ఆయన తెలిపారు. నూతనంగా వచ్చిన ఏఐ విధానంపై అవగాహన కల్పించుకుని సాంకేతికతను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యం అని మహాత్మా గాంధీ సూచించిన విషయాన్ని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.విద్యార్థులు భవిష్యత్తులో తమ లక్ష్యాన్ని ఎంచుకోవడంలో ఉన్నత అధికారుల సలహాలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.గ్రామ పంచాయతీ స్థాయిలో స్నేహ సంఘాల్లో సభ్యులుగా చేరాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికి జిల్లాలో 4500 స్నేహ సభ్యులుగా నమోదు చేసుకున్నారని,స్నేహ సంఘాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలని,జిల్లా యంత్రాంగం తరఫునుంచి తమ సహకారం కచ్చితంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.మాక్ పార్లమెంటరీలో విద్య, ఆరోగ్యం, హోం శాఖలపై చర్చించడం జరిగింది.మా పార్లమెంటరీ లో స్పీకర్,డిప్యూటీ స్పీకర్, మంత్రులుగా స్నేహ సంఘాల సభ్యులు మంచి పాత్రను పోషించారని జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా నూతన అక్షరాస్యులుగా చదువు నేర్చుకున్న అభ్యాసకులకు,చదువు నేర్పిన వాలంటీర్లకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ శ్రీనివాస్, అదనపు డీఆర్డీఏ నర్సింలు, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, వయోజన విద్య జిల్లా ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ బాబు,డీపీఎం నర్సింలు, కొమరయ్య,శేఖర్,నర్సింలు,జిల్లా మహిళా సమైఖ్య అధ్యక్షురాలు జానకీ,కార్యదర్శి శ్వేత,కోశాధికారి భాగ్యలక్ష్మి లతో పాటు స్నేహ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మందస మండలం లోనీ 32 చెరువులు,కాలువలను అబివృద్ధి కోసము నిధులు

- కోటి రూపాయలు మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యే గౌతు శిరీష కే దక్కుతుంది..
- సాగునీరు అందించిన ఘనత ఎమ్మెల్యే గౌతు శిరీష కే దక్కుతుంది


**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో మందస మండలం లో రైతులకు సాగునీరు అందించే చర్యలు ఎమ్మెల్యే గౌతు శిరీష తీసుకున్నారు. ఇందులో భాగంగా బాలిగాము గ్రామ పంచాయతీ లో 32 చెరువులు,కాలువలు అబివృద్ధి కోసము కోటి రూపాయలు వరకు నిధులు విడుదల చేసిన ఘనత ఎమ్మెల్యే కే దక్కుతుంది..ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న ఉద్యమ స్ఫూర్తితో, తండ్రి గౌతు శ్యామసుందర శివాజీ గారి ఆశయ సాధనతో, ప్రజాసేవే పరమావధిగా నిరంతరము ప్రజల పక్షపాతిగా పలాస నియోజకవర్గ అభివృద్ధి కోసం, నిరంతరం ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న పలాస నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి గౌతు శిరీష గారి సంకల్పం ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..ప్రతి చేనుకు నీరు – ప్రతి చేతికి పని'బి అనే నినాదంతో, రైతు ఆనందమే లోకానందమని మందస మండలం లో సుమారు 32 సాగునీటి కాలువలు పూడికలు తీయుటకు ఒక కోటి రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది.దానిలో భాగంగా బాలిగాం గ్రామ మురిపిండి చెరువు నుంచి సంతబంద చెరువు వరకు కాలువ లో పూడికతీత పనులు ప్రారంభించడం జరిగింది.నిరంతరము ప్రజల క్షేమం కోసం కృషి చేస్తున్న మన శాసనసభ్యులు శ్రీమతి గౌతు శిరీష గారు బాలిగాం గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు పంచాయతీ ప్రజల అందరి తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను....

# మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



● 3వార్డు కౌన్సలర్ కమల్

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 30:**బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను పెద్దపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దళిత సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. దళిత సంఘాల నాయకులు మామిడిపల్లి బాపయ్య, కొంకటి లింగమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూడో వార్డు కౌన్సిలర్ మొలుగూరి కమల్ హాజరై కేక్ కట్ చేసి మంత్రి శ్రీధర్ బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక సంపత్, అల్వాల రాజేందర్, కావాటి సతీష్, కాంపల్లి లక్ష్మణ్, కనుకుంట్ల సదానందం, కాంపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న మూడో వార్డు కౌన్సిలర్ మొలుగూరి కమల్, దళిత సంఘాల నాయకులు. పాల్గొన్నారుద

# పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలకు నిరసనగా భారీ ధర్నా..

● పెట్రోల్, డీజిల్ ధరల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలి.

● పరిగి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్

● ప్రజల పక్షాన.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం!



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,మే30:**పెరిగిన పెట్రోల్,డీజిల్ ధరల కారణంగా సామాన్య ప్రజలు,రైతులు,యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా పరిగి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. గ్యాస్ సిలిండర్‌ను భుజాన మోసుకుంటూ,కారును తాడుతో లాగుతూ కేంద్ర ప్రభుత్వ ధరల పెంపు విధానాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరల పెంపుతో ప్రజలపై అదనపు భారం పడుతోందని,నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరుగుతున్నాయని,కేంద్ర ప్రభుత్వం వెంటనే ధరల పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# సంగారెడ్డి జిల్లా నూతన వైద్యాధికారిగా డాక్టర్ లలితాదేవి బాధ్యతల స్వీకారం



**సంగారెడ్డి, మే 30 :మన సమగ్ర ప్రజావాణి:**సంగారెడ్డి, శనివారం: సంగారెడ్డి జిల్లా నూతన జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిణి (డీఎంహెచ్‌వో)గా డాక్టర్ లలితాదేవి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు రంగారెడ్డి జిల్లాలో వైద్యాధికారిగా సేవలందించిన ఆమెను ప్రభుత్వం సంగారెడ్డి జిల్లాకు బదిలీ చేయడంతో నూతన బాధ్యతలు చేపట్టారు బాధ్యతలు స్వీకరించిన అనంతరం డాక్టర్ లలితాదేవి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వైద్య, ఆరోగ్య శాఖ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై చర్చించినట్లు తెలిసింది. జిల్లాలో ప్రభుత్వ ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని డాక్టర్ లలితాదేవి తెలిపారు జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, తల్లి–శిశు సంరక్షణ, వ్యాధి నియంత్రణ చర్యలు, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతం చేస్తామని ఆమె వెల్లడించారు కాగా, ఇంతకుముందు సంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిగా విధులు నిర్వహించిన డాక్టర్ వసంతరావు బదిలీపై హైదరాబాద్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో డాక్టర్ లలితాదేవి నియమితులై బాధ్యతలు చేపట్టారు. జిల్లా వైద్య శాఖ అధికారులు, సిబ్బంది నూతన డీఎంహెచ్‌వోకు శుభాకాంక్షలు తెలియజేశారు

# కార్మికుల హక్కుల కోసం పోరాటమే సీఐటీయూ లక్ష్యం

● లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలి : అల్లి దేవేందర్



**షాబాద్,// మే 30 ( ప్రజావాణి)**దేశ కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటాలు సాగిస్తున్న సీఐటీయూ 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని షాబాద్ మండల పరిధిలోని చర్లగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ, 1970 మే 30న కలకత్తాలో ఆవిర్భవించిన సీఐటీయూ నేటికీ దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల సాధన కోసం ముందుండి పోరాడుతోందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి కార్మిక ఉద్యమాలకు దిశానిర్దేశం చేస్తోందని పేర్కొన్నారు. దేశ సంపద సృష్టిలో కార్మికుల పాత్ర కీలకమని, వారి హక్కులను కాలరాసే విధానాలను అడ్డుకోవడం ప్రతి కార్మికుడి బాధ్యత అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులకు ముప్పుగా మారే అవకాశముందని, వాటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జెండా కేవలం ఒక సంఘం గుర్తు మాత్రమే కాదని,అది కార్మికుల ఆత్మ గౌరవం, హక్కులు, పోరాట స్ఫూర్తికి ప్రతీక అని అల్లి దేవేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సీఐటీయూ నాయకులు యాదయ్య, రాములు, కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొండాపూర్ చెరువులో "నల్ల బంగారం" కలకలం..!

■ నాడు వ్యతిరేకించిన వారే నేడు అనుమతుల పక్షాన..?

■ రైతు పొలాలకు వెళ్లాల్సిన నల్లమట్టి ఇటుక బట్టీలకు తరలింపు ఆరోపణలు

■ రాజకీయాలకు అతీతంగా ఒక్కటైన నాయకులపై గ్రామంలో చర్చ.

**కొండాపూర్, మే 30 (ప్రజావాణి):**మండల పరిధిలోని కొండాపూర్ పెద్ద చెరువులో జరుగుతున్న నల్లమట్టి తవ్వకాలు, తరలింపులు ప్రస్తుతం గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రైతుల పొలాలకు ఉపయోగపడే సారవంతమైన నల్లమట్టిని వ్యాపార అవసరాల కోసం ఇటుక బట్టీలకు తరలిస్తున్నారనే ఆరోపణలు గ్రామస్థుల నుంచి వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నాయకుల అండదండలతో కొందరు వ్యాపారులు సంబంధిత శాఖల అనుమతులు పొందినట్లు చెబుతూ భారీ స్థాయిలో నల్లమట్టిని తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువులో నీరు ఉన్నప్పటికీ అంచు ప్రాంతాల్లో హిటాచీల సహాయంతో మట్టిని తవ్వి భారీ టిప్పర్లలో లోడ్ చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం. గతంలో ఇదే చెరువులో నుంచి వందలాది ట్రిప్పుల నల్లమట్టి అక్రమంగా తరలించారనే విమర్శలు వ్యక్తమయ్యాయి. అప్పట్లో ఈ వ్యవహారాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన నాయకులే ఇప్పుడు అనుమతులకు మద్దతు ఇవ్వడం గ్రామస్థులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.



నిబంధనలు అమలవుతున్నాయా..?

నల్లమట్టి తవ్వకాల కోసం మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు నిర్దిష్ట నిబంధనలతో అనుమతులు జారీ చేస్తాయి. నిర్ణీత లోతు వరకు మాత్రమే తవ్వాలని, చెరువు నిర్మాణానికి ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని షరతులు విధిస్తాయి. అయితే ప్రస్తుతం జరుగుతున్న తవ్వకాలు ఆ నిబంధనల పరిధిలోనే కొనసాగుతున్నాయా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతుల ప్రకారం ప్రతి ట్రిప్పర్‌కు వే బ్రిడ్జి ద్వారా బరువు నమోదు చేయడం, రోజువారీగా తరలించిన మట్టి వివరాలను సంబంధిత శాఖలకు సమర్పించడం తప్పనిసరి. ఈ ప్రక్రియ పారదర్శకంగా అమలవుతోందా లేదా అనే విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

రాజకీయ విభేదాలు పక్కనపెట్టి ఒకే వేదికపై..?

గ్రామ రాజకీయాల్లో ఎప్పుడూ పరస్పర విమర్శలు చేసుకునే నాయకులు ఈ నల్లమట్టి వ్యవహారంలో మాత్రం ఒకే వైఖరితో కనిపిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చెరువును కాపాడాలని గతంలో పోరాడిన నాయకులే ఇప్పుడు పంచాయతీ తీర్మానాలు ఇచ్చి మట్టి తరలింపుకు మార్గం సుగమం చేశారనే ఆరోపణలు గ్రామంలో చర్చకు దారి తీశాయి. "గ్రామాభివృద్ధి కోసమే అనుమతులు ఇచ్చాం" అని నాయకులు చెబుతుండగా, "రైతులకు ఉపయోగపడే నల్లమట్టిని వ్యాపార వస్తువుగా మార్చేశారు" అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల్లో అనుమానాలు..

ఒక ట్రిప్పర్ నల్లమట్టికి రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు ధర పలుకుతోందని సమాచారం. ఈ నేపథ్యంలో నల్లమట్టి తరలింపులో రాజకీయ, వ్యాపార ప్రయోజనాలు దాగి ఉన్నాయా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అనుమతుల షరతులు పూర్తిగా అమలవుతున్నాయా, లేక నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నాయా అనే అంశాలపై సంబంధిత శాఖలు సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

హైలైట్

"నాడు నల్లమట్టి తరలింపును అడ్డుకున్న నాయకులే... నేడు అదే చెరువులోని 'నల్ల బంగారం' తరలింపుకు అనుమతులు ఇవ్వడం కొండాపూర్ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది."

# ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానం, జనాభా లెక్కల్లో మాలలకు జరిగిన అన్యాయాన్ని ఖండిద్దాం

● మాల సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మాందాల భాస్కర్



**రాయపోల్ మే 30.( ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్,వైస్ చైర్మన్ తుమ్మ శ్రీనివాస్,మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు,గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ బత్తుల రమేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టం, రోస్టర్ విధానం మరియు ఇటీవల ప్రకటించిన జనాభా లెక్కల వల్ల మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మాల సామాజిక వర్గ జనాభా 18,03,330 ఉండగా,16 సంవత్సరాల అనంతరం జనాభా సహజ వృద్ధిని పరిగణనలోకి తీసుకుంటే సుమారు 25 లక్షలకు చేరుకోవాల్సి ఉందని, అయితే 2026 లెక్కల్లో కేవలం 14,69,143 మందిగానే చూపించడం అనేది మాల సమాజాన్ని ఉద్దేశపూర్వకంగా తగ్గించి చూపిన చర్యగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాల కమ్యూనిటీపై కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తూ, విద్య,ఉద్యోగం,ఉపాధి మరియు రాజకీయ అవకాశాల నుండి మాలలను దూరం చేసే విధానాలను అమలు చేస్తోందని మాల సమాజం భావిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు, విద్యార్థులు,నిరుద్యోగులు,ఎస్సీ, ఎస్టీ,బీసీ వర్గాలపై ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. ముఖ్యంగా మాల సామాజిక వర్గాన్ని అన్ని రంగాల్లో అణచివేసే ప్రయత్నం జరుగుతోందని,విద్యార్థులు, నిరుద్యోగులు,ఉద్యోగస్తులకు తీవ్ర నష్టం కలిగించే విధానాలు అమలు చేస్తుందని తెలిపారు. ఇటీవల విడుదలైన పలు ఉద్యోగ నోటిఫికేషన్లలో మాల సామాజిక వర్గానికి చెందిన 26 కులాల వారికి అవకాశాలు లేకపోవడం, విద్యార్థులకు సీట్లు తగ్గడం, ఉద్యోగులకు ప్రమోషన్లు రాకపోవడం,నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కకపోవడం వంటి అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా నియామకాలలో కూడా గ్రూప్–3 మాల వర్గాలకు తగిన ప్రాతినిధ్యం లేదని ఆరోపించారు. తెలంగాణలో మాలలకు జరుగుతున్న నష్టంపై ప్రతి జిల్లాలో మాల సంఘాలు,విద్యార్థి సంఘాలు కలిసి ఎమ్మెల్యేలు, ఎంపీలు,మంత్రులను కలిసి తమ సమస్యలను వివరించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో రిజర్వేషన్లు,రోస్టర్ విధానం, జనాభా లెక్కల్లో న్యాయం జరగాలంటే ప్రతి మాల కుటుంబం ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని పౌర సమాజానికి, అన్ని రాజకీయ పార్టీలకు తెలియజేస్తూ రాష్ట్రవ్యాప్తంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. "పోరాడితే పోయేది ఏమీ లేదు, బానిస సంకెళ్ల తప్ప" అనే నినాదంతో ఉద్యమాలను మరింత ఉద్ధృతం పరుస్తామని తెలియచేసారు.

మాలల జీవితాలను చీకటిమయం చేస్తున్న విధానాలపై ప్రతి మాలవాడలో, ప్రతి బస్తీలో చైతన్యం తీసుకువెళ్లి, తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ పిలుపునిస్తుంది. మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ,అంస ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు బండారు దేవేందర్, మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి,బైరం శివకుమార్ గలెంక శ్రీనివాస్, నానం గిరి, సల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం: మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి, మే 30 :మన సమగ్ర ప్రజావాణి:** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన ధాన్యం కొనుగోళ్ల సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, వారం రోజుల్లో పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి పనిచేస్తోందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, తార్పాలిన్లు, బరువు కొలిచే యంత్రాలు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు కేంద్రాల వద్ద ఎక్కువసేపు వేచి ఉండకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు సంబంధించిన ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలని, ధాన్యం తూకం, రవాణా, చెల్లింపుల విషయంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు రైతుల ఖాతాల్లో త్వరితగతిన జమయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పురోగతి, నిల్వలు, రవాణా ఏర్పాట్లు, మిల్లింగ్ ప్రక్రియపై అధికారులతో మంత్రి సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించాలని సూచించారు ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లను విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు



# 68 లక్షల మోసం చేసిన బిల్డర్‌పై బాధితురాలి ఆరోపణలు..?

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం రూరల్ మండలంలోని చిన్న వెంకటగిరి మహాలక్ష్మి టౌన్‌షిప్‌లో ఇల్లు నిర్మిస్తానని నమ్మించి రూ.68 లక్షలు తీసుకుని మోసం చేశాడంటూ బిల్డర్ మొర్రిమేకల సత్యనారాయణపై బాధితురాలు కామా కళావతి ఆరోపించారు. శనివారం గట్టయ్య సెంటర్‌లోని ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె తన గోడును వెల్లడించారు. కామా కళావతి మాట్లాడుతూ, ఎదులాపురం 12వ వార్డు కార్పొరేటర్‌గా పరిచయం చేసుకున్న మొర్రినేకల సత్యనారాయణ తమకు ప్లాట్, బోర్‌వెల్, భవన నిర్మాణం పూర్తి చేసి అప్పగిస్తానని హామీ ఇచ్చి రూ.68 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడని తెలిపారు. అడ్వాన్స్‌తో పాటు బ్యాంకు రుణం ద్వారా మొత్తం రూ.63 లక్షలు చెల్లించిన అనంతరం గత నవంబర్‌లో గృహప్రవేశం కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు. అయితే ఇంటికి సంబంధించిన అనేక పనులు పూర్తి కాకపోవడంతో బిల్డర్‌ను పలుమార్లు సంప్రదించినా స్పందించలేదని ఆరోపించారు. ఇంటి బోర్‌వెల్‌లో నీరు రాకపోవడంతో పరిశీలించగా కేవలం 20 అడుగుల లోతులోనే బోర్ వేసిన విషయం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. కనీసం 150 అడుగుల లోతు పక్కన అతను నిర్మాణం చేసిన ఇళ్లకు ఒకలాగా మాకు ఒకలాగా మార్చడం పద్దతి గా లేకుండా నీరు వచ్చే అవకాశం లేదని తెలిసినా తమను ఉద్దేశపూర్వకంగా మోసం చేశారని ఆరోపించారు. దీనిపై ప్రశ్నించగా బెదిరింపులకు పాల్పడటమే కాకుండా ప్రాణహాని హెచ్చరికలు చేశాడని వాపోయారు. ఈ విషయమై ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు న్యాయం జరగలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డర్ కారణంగా తమకు సుమారు రూ.10 లక్షల మేర అదనపు నష్టం వాటిల్లిందని, నెలకు రూ.50 వేల ఈఎంఐ చెల్లిస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. బిల్డర్ మొర్రిమేకల సత్యనారాయణపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.






# మహానాడులో కొన్ని వందలు సార్లు జగన్ నామస్మరణ వేసారు..

- రాష్ట్ర అభివృద్ధిపై ఎలాంటి తీర్మానంలేవు...
- ఊకదంపుడు ఉపన్యాలే
- తప్ప ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు.
- వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పై తప్పుడు ప్రచారం కోసమే మహానాడు ఏర్పాటు చేశారని , వందలు సార్లు జగన్ మోహన్ రెడ్డి ను ఆడిపోసుకోవడమే చేసుకున్నారని ,రెండు రోజుల మహానాడులో సంక్షేమం, అభివృద్ధి, ఉద్యోగాలపై ఒక్క తీర్మానం లేదనీ విలేకరుల సమావేశంలో ఆగ్రహము వ్యక్తము చేసిన బమ్మిడి దుర్యదనరావు .రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు కోట్లు ఖర్చు పెట్టి ఆర్భాటంగా నిర్వహించిన టీడీపీ మహానాడులో రాష్ట్ర అభివృద్ధిపై, ప్రజా సంక్షేమంపై ఒక్క తీర్మానం కూడా లేకపోవడం దురదృష్టకరమని, ప్రజా సమస్యలను పూర్తిగా గాలికొదిలేశారని వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు తీవ్రంగా విమర్శించారు. శనివారం పలాసలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మహానాడు అంటే రాష్ట్ర భవిష్యత్తుపై మేధోమథనం జరగాలి. నాలుగు కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు దిక్సూచిగా నిలవాలి. కానీ టీడీపీ మహానాడు అంతా మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నామస్మరణే సరిపోయింది. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు జగన్ జపమే తప్ప రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, కౌలు రైతుల ఆత్మహత్యలు, విద్యుత్ ఛార్జీల భారం, కరెంట్ కోతలు, ఆరోగ్యశ్రీ బకాయిలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ఒక్క చర్చా లేదు. సొంత డబ్బా, పర డబ్బా, పరస్పర డబ్బా కొట్టుకోవడమే సరిపోయింది. ప్రజా ధనంతో జల్సా చేసిన వాళ్లు ప్రజా డబ్బుకు లెక్క చెప్పలేదు' అని ఆయన నిప్పులు చెరిగారు.ఎన్నికల సందర్భంగా 'సూపర్ సిక్స్' పేరుతో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో పాటు, జగన్ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను సైతం నిలిపివేసి అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశారని దుర్యోధనరావు దుయ్యబట్టారు. "రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో వర్చువల్ విధానంలో, ఎల్ఈడీ తెరలతో హంగామా చేసి నిర్వహించిన మహానాడు వల్ల సామాన్యుడికి, పేదవాడికి ఒరిగిందేమీ లేదు. ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామన్న 'ఆడబిడ్డ నిధి' హామీ ఏమైంది? 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడపిల్లకు నెలకు రూ.1500 ఎక్కడ? 60 ఏళ్లు దాటి రెండేళ్లయినా కొత్త పింఛన్లు ఎందుకు ఇవ్వలేదు? యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ? నిరుద్యోగ భృతి రూ.3000 ఎక్కడ? రైతులకు రూ.20 వేల రైతు భరోసా ఎక్కడ? ఉచిత బస్సు ప్రయాణం ఎక్కడ? అన్న క్యాంటీన్లు ఎక్కడ?" అని ప్రశ్నల వర్షం కురిపించారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఎందుకు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపలేకపోయారని, 'వెల్త్ క్రియేషన్' పేరుతో సంపద ఎవరికి సృష్టించారో శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "అప్పులు తెచ్చి అప్పుల్లో ముంచారు తప్ప రాష్ట్రానికి తెచ్చింది ఏమీ లేదు. అమరావతి బ్రాండ్ ఇమేజ్ అన్నారు, పోలవరం పూర్తి చేస్తామన్నారు. రెండేళ్లయినా ఒక్క ఇటుక కూడా వేయలేదు. రివర్స్ టెండరింగ్ అని గగ్గోలు పెట్టి ప్రాజెక్టులను ఆపేశారు. ఇప్పుడు అవే పనులకు రెట్టింపు అంచనాలతో టెండర్లు పిలుస్తున్నారు. ఇదేనా మీరు చెప్పే పారదర్శకత?" అని నిలదీశారు.కొత్త కంపెనీలు రాష్ట్రానికి ఎందుకు రావడం లేదో, ఉన్న పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు ఎందుకు తరలిపోతున్నాయో, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై మీ వైఖరి ఏమిటో, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ఎందుకు నోరు మెదపలేదో మహానాడులో చర్చించాల్సింది పోయి, వ్యక్తిగత దూషణలకు, కక్ష సాధింపు చర్యలకే ప్రాధాన్యం ఇచ్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామికం – ఏ రంగంలోనైనా రాష్ట్ర అభివృద్ధికి ఒక రోడ్ మ్యాప్ ప్రకటించారా? లేదు. ప్రజా సమస్యలపై చర్చించే దమ్ము, ధైర్యం టీడీపీ నాయకత్వానికి లేదు. అందుకే జగన్ పేరు చెప్పుకుని రెండు రోజులు కాలక్షేపం చేశారు. వైఎస్ జగన్‌ను విమర్శించడమే మహానాడు ఏకైక ఎజెండా అయింది. ఇది ప్రజలను మభ్యపెట్టడమే తప్ప మరొకటి కాదు" అని బమ్మిడి దుర్యోధనరావు పేర్కొన్నారు.

# వడదెబ్బతో మేకల కాపరి మృతి

- కల్వచర్ల గ్రామంలో విషాదం.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మే 30:**పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామం గోకులనగర్‌కు చెందిన ఇట్టవేన ఓదెలు యాదవ్ వడదెబ్బ కారణంగా మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.ఓదెలు యాదవ్ మేకల కాపరిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవారు.రోజువారీ పనులు ముగించుకుని ఇంటికి చేరుకున్న అనంతరం ఒక్కసారిగా స్పృహ కోల్పోయారు.కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.తీవ్రమైన ఎండలు,వడగాలుల కారణంగా వడదెబ్బ తగిలి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న ఓదెలు యాదవ్ ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులను,బంధుమిత్రులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయనకు భార్య,ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు.ఇటీవలే తన కుమార్తె వివాహాన్ని ఘనంగా నిర్వహించి కుటుంబ బాధ్యతలను నిర్వర్తించిన ఆయన అకాల మరణం అందరినీ కలచివేసింది.ఈ విషాదకర సంఘటనతో గోకులనగర్ ప్రాంతంలో శోకఛాయలు అలుముకున్నాయి.గ్రామ ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని వేడుకున్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని శ్రీశైల గిరిప్రదక్షిణ





**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 30 (ప్రజావాణి)** ఈ రోజు (01.04.2026) మధ్యాహ్నానికి పౌర్ణమి ఘడియలు రావడంతో దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నది.ఈ రోజు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభవుతుంది.ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి చేరుకుంటుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంటుంది.రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుంది.శ్రీశైలక్షేత్రములోని ప్రాచీనమఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరుగుతోంది. గిరిప్రదక్షిణలో పాల్గొన్నభక్తులందరికీ ప్రదక్షిణానంతరం శ్రీస్వామివార్లదర్శనం కల్పించబడుతోంది.

# వడ్ల కొనుగోళ్లలో అధిక తూకం

- ఎమ్మెల్యే విజయ రమణరావు రాజీనామా చేయాలి.
- ఎలిగేడు బిఆర్ఎస్ నాయకుల డిమాండ్.





**పెద్దపల్లి, మన సమగ్ర ప్రజావాణి మే 30:**పెద్దపల్లి జిల్లా ఎలిగేడులో వడ్ల కొనుగోళ్లలో రైతులకు అన్యాయం జరుగుతోందని, ఇచ్చిన మాట తప్పి అధికంగా తూకం వేస్తున్నారని ఆరోపిస్తూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఎలిగేడు మండల బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు.అక్రమ చెరువు మట్టి రవాణాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వారం రోజులుగా వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన నాయకులు,40.650 కిలోల నిబంధనలకు విరుద్ధంగా 42 కిలోల పైన ధాన్యాన్ని తూకం వేసి రైతులను నష్టపరుస్తున్నారని ఆరోపించారు.దీంతో ఒక్క ట్రాక్టర్ లోడుకు సుమారు రూ.5 వేల వరకు రైతుకు నష్టం వాటిల్లుతోందని,ఏ గ్రేడ్ ధాన్యాన్ని బీ గ్రేడ్‌గా నమోదు చేస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు, మండల అధ్యక్షుడు బైరెడ్డి రామ్ రెడ్డి, సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య మాట్లాడుతూ...కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారని,ఎమ్మెల్యే 40 కిలోల 650 గ్రాములే తూకం వేస్తామని ప్రకటించినా వాస్తవానికి అధికంగా తీసుకుంటున్నారని విమర్శించారు.కొనుగోలు కేంద్రాలు,మిల్లుల్లో నమోదయ్యే పరిమాణాల మధ్య వ్యత్యాసాలపై విచారణ జరిపి,అధికంగా జోకిన రైతులకు డబ్బులు తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా,పక్క మండలాల చెరువుల నుంచి తవ్విన మట్టిని ఇటుక బట్టీల కోసం లోకపేట,ముప్పిరితోట, రాములపల్లి గ్రామాల మీదుగా అక్రమంగా తరలిస్తున్నారని,అధిక లోడ్ లారీలతో గ్రామీణ రహదారులు,ఎస్సారెస్పీ కాలువ రోడ్లు దెబ్బతింటున్నాయని ఆరోపించారు.రైతుల సమస్యలు పరిష్కరించకపోతే,అక్రమ మట్టి రవాణాపై చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రాచర్ల కొండయ్య రాజ,తంగెళ్ల స్వప్న కుమార్, చిలుమల లక్ష్మణ్,ఉప సర్పంచ్ తానిపర్తి రమేష్ రావు, సీనియర్ నాయకులు నారాగోని విజయ్ కుమార్, నృతరి పోచాలు,కోమల్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు సుదర్శన్ కు ఘన సన్మానం..





**మన ప్రజావాణిలిమందమర్రి మే 30:** పీఎస్టిఎస్ ఆత్మీయ సమ్మేళనం శనివారం కరీంనగర్లో నిర్వహించిన కార్యక్రమంలో మందమర్రి లైన్స్ క్లబ్ వ్యవస్థాపకులు చాటర్ ప్రెసిడెంట్ పాస్ట్ ప్రెసిడెంట్ ప్రస్తుత డిస్ట్రిక్ట్ చైర్మన్ సోతుకు సుదర్శన్ రావు లైన్స్ క్లబ్ తరపున పేద ప్రజలకు చేసిన సేవలకు,నూతన సభ్యులను చేర్పించుటకు కృషి చేసినందుకు మందమరి క్లబ్ ను మరింత ముందుకు తీసుకుపోతున్న సందర్భంగా ఆల్ ఇండియా లైన్స్ క్లబ్ కౌన్సిల్ చైర్మన్ ఘట్టమనేని బాబురావు డిస్టిక్ గవర్నర్ మరియు పాస్ట్ డిస్టిక్ గవర్నర్ సుదర్శన్ రావును అభినందిస్తూ వేదికపై ఘనంగా సన్మానించారు. గత 15 సంవత్సరాల నుంచి మందమర్రి లైన్స్ క్లబ్ లో వందలాది సేవా కార్యక్రమంలు నిర్వహించి. లైన్స్ క్లబ్బుకు సేవలు అందించారని,ఘట్టమనేని బాబు రావు మరియు గవర్నర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పూసాల వెంకటరత్నం,సోతుకు రత్నజానకి, పూసల సుజాత,తదితరులు,పాల్గొన్నారు.

# వినియోగదారుల ఆదరాభిమానాలు చొరగొంటున్న అంజనీపుత్ర

- ఉత్తర తెలంగాణలో పేరుగాంచిన అంజనీపుత్ర ఎస్టేట్స్
- సామాజిక బాధ్యతగా సేవ కార్యక్రమాల నిర్వహణ




**మన ప్రజావాణి మందమర్రి మే 30**జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల నమ్మకం, అభిమానంతో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రియల్ ఎస్టేట్ రంగంలో దిగ్గజ సంస్థగా ఎదిగారు. జిల్లాలో అనేక వెంచర్ల ప్రారంభించి, రియల్ ఎస్టేట్ రంగంలో తన ప్రయాణాన్ని అప్రతిహతంగా కొనసాగిస్తున్నారు. మధ్య తరగతి, ధనిక వర్గాల సొంత ఇంటి కలను నెరవేరుస్తూ, జిల్లాలో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తనకంటూ ప్రస్థానాన్ని గణనీయంగా కొనసాగిస్తుంది. ఈ క్రమంలో జిల్లాలోని మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామంలో అంజనీపుత్ర యాజమాన్యం అనుబంధ సంస్థ పేరుతో నూతనంగా వెంచర్ను ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో అనేక వెంచర్లను ప్రారంభించి, విజయవంతంగా విక్రయాలు నిర్వహించిన అంజనీ పుత్ర యాజమాన్యం వెంకటాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్ల సైతం వినియోగదారుల ఆదరాభిమానాలు చొరగొంటుందని అనడం లో ఎలాంటి అతిశయోక్తి లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. వివిధ ప్రాంతాలలో వ్యాపారం కొనసాగిస్తూ, ప్రజల నమ్మకాన్ని, అభిమానాన్ని నూతన వెంచర్లతో సుదీర్ఘ ప్రయాణంతో మరో కొత్త మైలు రాయిని అంజనీ పుత్ర సంస్థ సొంతం చేసుకుంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా నమ్మకమైన సంస్థగా జిల్లా తోపాటు ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా అంజనీపుత్ర సంస్థకు బలమైన వినియోగదారుల మద్దతు కలదు. వినియోధర నమ్మకం, డైరెక్టర్ల కృషి ఫలితంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉత్తర తెలంగాణలో అంజనిపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రథమ స్థానంలో కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అంజనీ పుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి, ఇతర డైరెక్టర్లు, సిబ్బంది సమిష్టి కృషితో ప్రజల ఆదరాభిమానాలు, వినియోగదారుల నమ్మకంతో పాటు ఎన్నో పురస్కారాలు, సత్కారాలు అందుకోవడం విశేషం.

సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాల నిర్వహణ

మన ప్రజావాణి, మందమరి

అంజనీ పుత్ర సంస్థ రియల్ ఎస్టేట్ రంగం తోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక కర్తవ్యాన్ని నెరవేరుస్తుంది. జిల్లాలో ఏ కార్యక్రమం నిర్వహించిన అంజనీపుత్ర వైపు ప్రజలు చూస్తుంటారు. ఏ కార్యక్రమానికైనా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వివిధ కార్యక్రమాలకు సహాయం అందజేసి, వారి మనుగడను తోడ్పాటు అందిస్తూ, ప్రజల నమ్మకాన్ని, నెరవేరుస్తున్నారు. అనేక సామాజిక ఆధ్యాత్మిక క్రీడ కార్యక్రమాల్లో అంజనీపుత్ర యాజమాన్యం సామాజిక బాధ్యతగా సహాయం అందజేస్తున్నారు. అదే పరంపరను కొనసాగిస్తూ అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ దిగ్గజ రియల్ ఎస్టేట్స్ సంస్థగా ఉత్తర తెలంగాణ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా తన పేరు ప్రఖ్యాలతో సంపాదించి, తనతో పాటు పలువురికి ఉపాధి కల్పించడంతోపాటు సేవా కార్యక్రమాలను నెరవేరుస్తూ, రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మరో దిగ్గజ సంస్థగా ఎదుగుతుందని మార్కెట్ వర్గాలు తెలుపుతున్నాయి.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన


- పురపాలక సంఘం 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పిడుగు భాగ్య గట్టయ్య



**జమ్మికుంట మే 30 (ప్రజావాణి):**తెలంగాణ రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు శనివారం రోజున జమ్మికుంట పురపాలక సంఘం పరిధిలోని 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పిడుగు భాగ్య గట్టయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జమ్మికుంట పురపాలక సంఘం 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పిడుగు భాగ్య గట్టయ్య మాట్లాడుతూ శ్రీధర్ బాబు రానున్న రోజులలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని ఉన్నత పదవులు అధిరోహించాలని వారి వారి కుటుంబం ఆయురారోగ్యాలతోని అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లంతకుంట శ్రీ సీతారాముల చంద్ర స్వాముల వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని వారి కుటుంబానికి ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చిట్టీ డబ్బులు వివాదం యువకుడి ఆత్మహత్యాయత్నం

- అమ్మానాన్న నన్ను క్షమించండి
- సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్యాయత్నం



**జమ్మికుంట మే 30 (ప్రజావాణి)**జమ్మికుంట మండలం విలాసాగర్‌లో చిట్టీ డబ్బుల వివాదం యువకుడి ఆత్మహత్యాయత్నానికి దారితీసింది. గ్రామానికి చెందిన అరుకాల సాయికుమార్ జమ్మికుంటకు చెందిన ఓ వ్యక్తి వద్ద రూ.6 లక్షల చిట్టీ డబ్బులు కట్టినట్లు తెలిసింది. గడువు ముగిసినా డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో పాటు తనకు చెందిన బంగారు గొలుసు క్రెడిట్ కార్డులు కూడా ఇవ్వడం లేదని అతడు ఆరోపించాడుఈ వ్యవహారంతో మనస్తాపానికి గురైన సాయికుమార్ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాను అమ్మానాన్న నన్ను క్షమించండి నేను చనిపోతున్నాను అంటూ సెల్ఫీ వీడియో రికార్డు చేస్తూ పురుగుమందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స కొనసాగుతోంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రైవేటు వద్దు, అంగన్‌వాడీ ముద్దు



**రాయికల్: మే 30 (ప్రజావాణి):**పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీ విద్యే పునాది అంటూ వడ్డెర కాలనీ గ్రామ పంచాయతీలో "అమ్మ మాట – అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రానికి పంపాలని,ప్రీ–స్కూల్ విద్య పిల్లల భవిష్యత్తుకు పునాదిలా ఉంటుందని,వారి మానసిక ఎదుగుదలకు,మేధో వికాసానికి అంగన్వాడీ ప్రీ–స్కూల్ విద్య ఎంతగానో తోడ్పడుతుందని,పిల్లలు మంచి మార్గంలో నడిచేందుకు దోహదపడుతుందని అన్నారు.ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా అంగన్వాడీ బోధన ఉంటుందని, పైగా ఉచిత పోషకాహారం, ఆటపాటలతో పిల్లలు ఆనందంగా నేర్చుకుంటారు" అని తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దివ్యజ్యోతి, వార్డు సభ్యురాలు రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్ బియ్యని సుజాత, కారోబార్ జలంధర్, వివో ఏ రోజా,కమల,లతిక, రమేష్,విజయలక్ష్మి,పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి



**చిలుకూరు మే30(ప్రజావాణి)** చిలుకూరు మండల కేంద్రంలో యంపిపిఎస్ జెజె నగర్ నందు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పదవి విరమణ పొందుతున్న పందిరి గోపిరెడ్డికి మండల విద్యాశాఖ పక్షాన చిరు సన్మానం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా మండల విద్యాధికారి జి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య,ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య జడ్.పి.హెచ్ చిల్కూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజారాం ,ఎంపీపీ ఎస్ చిలుకూరు ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాస్, ఉపాధ్యాయులు రామారావు, ప్రధానోపాధ్యాయులు అరుణ, ఎమ్మెస్ కోఆర్డినేటర్ సిహెచ్ తేజ్ కుమార్ రెడ్డి,మహేష్ కోఆర్డినేటర్ స్పందన, సిఆర్పీ ఎస్.కవిత,విజయనిర్మల ,స్కావెంజర్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# కరిష్మాకపూర్ తాజా వెబ్ సీరిస్ బ్రౌన్

బాలీవుడ్ సీనియర్ నటి కరిష్మా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ 'బ్రౌన్'. ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సిరీస్ కోల్‌కతా నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ అని తెలుస్తుంది. ఒకప్పుడు నగరంలోనే అత్యుత్తమ పోలీసు అధికారిణిగా పేరు తెచ్చుకుని ఆ తర్వాత జరిగిన కొన్ని సంఘటనల వల్ల మానసిక క్షోభను అనుభవిస్తూ, మద్యానికి బానిసైన రీటా బ్రౌన్ (కరిష్మా కపూర్) అనే ఆఫీసర్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. నగరంలో ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె దారుణ హత్యకు గురికావడంతో, ఈ కేసును దర్యాప్తు చేయడానికి రీటా బ్రౌన్ మళ్లీ విధుల్లోకి రావలసి వస్తుంది. ఈ క్రమంలో ఆమె తన జూనియర్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ అర్జున్ (సూర్య శర్మ)తో కలిసి విచారణను ప్రారంభిస్తుంది. ఈ కేసును ఛేదించే పక్రియలో వారు తమ వ్యక్తిగత జీవితంలోని బాధలను, గతాన్ని ఎలా ఎదుర్కొన్నారనేదే ఈ సిరీస్ కథాంశం. ఈ సిరీస్ గురించి కరిష్మా కపూర్ మాట్లాడుతూ, రీటా బ్రౌన్ పాత్ర నేను ఇప్పటివరకు పోషించిన పాత్రల కంటే పూర్తి భిన్నమైనది. ఈ కథలోని భావోద్వేగాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. అభినయ్ డియో దర్శకత్వంలో, జీ స్టూడియోస్ నిర్మించిన ఈ 'బ్రౌన్' వెబ్ సిరీస్ జూన్ 5 నుంచి ప్రముఖ ఓటీటీ

# పులి-మేకతో రోజా రీ ఎంట్రీ

సీనియర్ నటి, ఫైర్ బ్రాండ్ రోజా సెల్వమణి ఒకప్పుడు తెలుగు, తమిళ్ ఇండస్ట్రీలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రోజా.. రాజకీయాల్లోకి వచ్చాకా సినిమాలు తగ్గించారు. ఇక తాజాగా రోజా తమిళ్ సినిమాలో రీఎంట్రీ ఇచ్చారు. దాదాపు 12 ఏళ్ళ తరువాత ఆమె నటిస్తోన్న చిత్రం లెనిన్ పాండియన్. ఈ సినిమా తెలుగులో పులి మేక అనే పేరుతో రిలీజ్ కానుంది. డి.డి. బాలచంద్రన్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రానికి మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించారు. ఈ చిత్రంలో గంగై అమరన్, దర్శన్ గణెళిశన్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే పులి మేక చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా తెలుగు ట్రైలర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం గ్రామీణ నేపథ్యం, రాజకీయాలు, మరియు పోలీసు వ్యవస్థ చుట్టూ తిరిగే ఒక పవర్‌ఫుల్ సామాజిక డ్రామాగా రూపొందింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ఒక




సామాన్య రైతు స్వేచ్ఛగా జీవించలేకపోతున్నాడనే బలమైన సంభాషణతో ఈ ట్రైలర్ మొదలయ్యింది. ఇంకోపక్క కానిస్టేబుల్ గా హీరో ఎన్ని అవమానాలు పడుతున్నాడో చూపించారు. పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుళ్లపై జరిగే అణిచివేత, ఉన్నతాధికారుల అహంకారం, మరియు మట్టి మాఫియా వల్ల గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అన్యాయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. చట్టం, న్యాయం, మరియు అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా జరిగే పోరాటమే ఈ సినిమా కథగా తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో రోజా ఒక వయస్సు మళ్ళిన మహిళగా కనిపించారు. మరి ఈ చిత్రంతో రోజా రీఎంట్రీ ఎలా ఉండబోతుందో చూడాలి.

# రికార్డులు తిరగరాస్తున్న కరుప్పు

**• 300 కోట్ల వసూళ్లను దాటిన మూవీ**




తమిళ స్టార్ హీరో సూర్య మరోసారి తన స్టార్ పవర్‌ను బాక్సాఫీస్ వద్ద నిరూపించారు. టాలెంటెడ్ దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. డివైన్ ఎలిమెంట్స్, కమర్షియల్ అంశాలు, భావోద్వేగాలతో రూపొందిన ఈ చిత్రం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన రూ.300 కోట్ల గ్రాస్ కలెక్షన్ల మైలురాయిని అధిగమించి కొత్త రికార్డు సృష్టించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా సూర్య పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషనల్ పర్ఫార్మెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో కుటుంబ ప్రేక్షకులు, యువత, మాస్ ఆడియన్స్ నుంచి సమానమైన ఆదరణ లభిస్తోంది. 'కరుప్పు' కథలోని ఆధ్యాత్మిక నేపథ్యం, భారీ స్థాయి విజువల్ ట్రీట్, కమర్షియల్ ఎలిమెంట్స్ సమతుల్యత సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. ప్రేక్షకులను ఆరంభం నుంచి క్లైమాక్స్ వరకు ఆసక్తిగా కట్టిపడేసే విధంగా దర్శకుడు ఆర్జే బాలాజీ కథను తెరకెక్కించారని సినీ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. సినిమా విజయంలో సాంకేతిక విభాగం పాత్ర కూడా కీలకమైంది. యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ అందించిన నేపథ్య సంగీతం, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.రూ.300 కోట్ల మార్క్‌ను దాటిన 'కరుప్పు' ఇప్పుడు మరిన్ని వసూళ్ల రికార్డులపై కన్నేసింది. తమిళ సినీ పరిశ్రమలో కూడా 'కరుప్పు' ఒక ప్రత్యేక విజయగాథగా నిలిచేలా కనిపిస్తోంది.




# దర్శకుడు సంపదీప్ రెడ్డి సమర్పణలో రోమాచంకం

అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో సంచలన విజయాలను అందుకున్న స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. టాలీవుడ్ యువ నటులు సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోమాంచకం'. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను సందీప్ సమర్పించబోతున్నాడు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. సినిమాపై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఒక ఎమోషనల్ నోట్ కూడా రాసుకొచ్చారు. చలనచిత్ర పరిశ్రమలో పంపిణీదారుగా తనకు ఇది మొదటి ప్రాజెక్ట్ అని వెల్లడించారు. కథ వింటున్నంత సేపూ తాను ఎంతగానో నవ్వుకున్నానని, ఈ వినోదం వెనుక ఒక బలమైన ఎమోషన్ కూడా దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ఎంతో వైవిధ్యమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రంగా ఈ 'రోమాంచకం' సినిమా



## 'పెద్ది' కోసం ప్రాణం పెట్టిన రామ్ చరణ్..

# రిలీజ్ తర్వాత సర్జరీకి సిద్ధం!


మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన భారీ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పాటలు, ప్రచార కార్యక్రమాలతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమా కోసం రామ్ చరణ్ ఎంతగా కష్టపడ్డారో తాజాగా వెలుగులోకి వచ్చిన విషయాలు అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నాయి. 'పెద్ది' షూటింగ్ సమయంలో చరణ్ కంటికి, చేతికి గాయాలైన సంగతి తెలిసిందే. కంటికి చిన్న సర్జరీ చేయించుకున్నప్పటికీ, విశ్రాంతి తీసుకోకుండా వెంటనే షూటింగ్‌లో పాల్గొని తన అంకితభావాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషనల్ ఈవెంట్లలో కూడా ఆయన చేతికి సపోర్ట్ బ్రేస్‌తో కనిపిస్తున్నారు. దీంతో అభిమానుల్లో ఆయన ఆరోగ్యంపై చర్చ మొదలైంది.ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో చరణ్ తన గాయం గురించి స్పందించారు. ఓ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణ సమయంలో బలంగా కింద పడటంతో చేతి మణికట్టులోని కార్టిలేజ్‌కు గాయం అయినట్లు వెల్లడించారు. సినిమా విడుదలైన తర్వాత ఆ గాయానికి సంబంధించి సర్జరీ చేయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ విషయంపై నిర్మాత వెంకట సతీష్ కిలారు కూడా స్పందించారు. సినిమాలో క్రికెట్, రెజ్లింగ్, రన్నింగ్ వంటి క్రీడా అంశాలు కీలకంగా ఉంటాయని, ముఖ్యంగా కుస్తీ సన్నివేశాల చిత్రీకరణ సమయంలో చరణ్‌కు గాయం అయినట్లు వెల్లడించారు.మరోవైపు దర్శకుడు బుచ్చిబాబు సానా కూడా చరణ్ అంకితభావాన్ని ప్రశంసించారు. సినిమా కోసం ఆయన ప్రాణం పెట్టి పనిచేశారని, గాయపడినా ఒక్క అడుగు కూడా వెనక్కి వేయలేదని చెప్పారు. ముఖ్యంగా సినిమాలోని కుస్తీ ఎపిసోడ్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుందని, ఇప్పటివరకు తెలుగు తెరపై చూడని స్థాయిలో ఆ సన్నివేశాలను తెరకెక్కించినట్లు తెలిపారు.జాతీయ స్థాయి కుస్తీ పోటీల నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఇక సినిమా ప్రమోషన్స్‌ను దేశవ్యాప్తంగా భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ముంబై, భోపాల్, బెంగళూరు, ఢిల్లీ నగరాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించిన చిత్రబృందం ఇప్పుడు తెలుగు రాష్ట్రాలపై దృష్టి పెట్టింది. 'పెద్ది' ప్రీ రిలీజ్ ఈవెంట్ జూన్ 1న విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనుంది. ఈ వేడుకకు పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. భారీ సంఖ్యలో అభిమానులు తరలిరానున్న నేపథ్యంలో నిర్వాహకులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ చిత్రంలో చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ, జగపతి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంగీతాన్ని ఏఆర్ రెహమాన్ అందించగా, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు.



# అజిత్ కుమార్‌కు మాతృవియోగం

తమిళ సినీ పరిశ్రమలో ప్రముఖ నటుడు అజిత్ కుమార్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తల్లి మోహిని మణి శనివారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోసంబంధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె, చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ వర్గాలు వెల్లడించాయి. 84 ఏళ్ల మోహిని మణి మరణవార్త తెలిసిన వెంటనే తమిళ సినీ వర్గాలు, అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆమెకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వారిలో అజిత్ కుమార్‌తో పాటు అనూప్ కుమార్, అనిల్ కుమార్ కూడా ఉన్నారు. కుటుంబ సభ్యులతో ఎంతో ఆప్యాయంగా ఉండే మోహిని మణి మరణం వారి కుటుంబానికి తీరని లోటుగా మారింది. 2023లో అజిత్ తండ్రి పి.ఎస్. మణి అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. తల్లి మరణవార్త అందుకున్న వెంటనే విదేశాల్లో ఉన్న అజిత్ కుమార్ అత్యవసరంగా చెన్నైకి బయలుదేరినట్లు సమాచారం.

# వారణాసి స్టిల్స్ లీక్..జక్కన్న మౌనం




టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచే ఈ ప్రాజెక్ట్‌పై అభిమానులు, సినీ వర్గాల్లో ఆసక్తి పెరుగుతూనే ఉంది. ఇటీవల విడుదలైన టీజర్‌తో ఈ చిత్రం ప్రేక్షకులను ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లబోతోందనే సంకేతాలు మరింత బలపడ్డాయి. అయితే సినిమా షూటింగ్ ఎంత వేగంగా సాగుతోందో, అంతే వేగంగా లీకుల సమస్య కూడా చిత్రబృందాన్ని వెంటాడుతోంది. ముఖ్యంగా రాజమౌళి సినిమాల విషయంలో భద్రతా చర్యలు అత్యంత కట్టుదిట్టంగా ఉంటాయని పేరుంది. గతంలో ఆయన తెరకెక్కించిన చిత్రాల సమయంలో కూడా లీకులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కానీ 'వారణాసి' విషయంలో మాత్రం వరుసగా కొన్ని విజువల్స్ బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. కొద్ది నెలల క్రితం మహేష్ బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాల్గొన్న కీలక సన్నివేశానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చిత్రబృందంపై రాజమౌళి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని యూనిట్ సభ్యులను హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది.ఆ తర్వాత కొంతకాలం పరిస్థితి సద్దుమణిగినప్పటికీ, తాజాగా మరోసారి లీకుల వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇటీవల చిత్రీకరించిన ఉగ్రభట్టి గుహల నేపథ్యంలోని కీలక సన్నివేశాలకు సంబంధించిన కొన్ని విజువల్స్ సోషల్ మీడియాలో దర్శనమివ్వడంతో అభిమానులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ దృశ్యాలు సినిమా కథలో కీలక భాగంగా భావిస్తున్న నేపథ్యంలో వాటి లీక్ కావడం యూనిట్‌కు ఆందోళన కలిగిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది నెటిజన్లు ఈ లీకులు ఉద్దేశపూర్వకంగా బయటకు వచ్చినవై ఉండొచ్చని అభిప్రాయపడుతుండగా, మరికొందరు లీకైన సన్నివేశాలు తుది చిత్రంలో ఉండకపోవచ్చని కామెంట్లు చేస్తున్నారు. ఇంకొందరు మాత్రం రాజమౌళి తనదైన శైలిలో పరిస్థితిని హ్యాండిల్ చేస్తున్నారని, సరైన సమయంలో స్పందిస్తారని భావిస్తున్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com